quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే www.quicktodaynews.com తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 223 | ఆదివారం, మే 05 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

ఎన్నికల వేళ భారీగా

## నగదు, నగలు పట్టివేత

### - జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



**హైదరాబాద్,మే4(క్విక్ టుడే) :** తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అయితే కేవలం హైదరాబాద్ పరిధిలోనే భారీ మొత్తంలో డబ్బులు పట్టబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు ఇతర రవాణా మార్గాల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి అన్ని జిల్లాల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు రూ.21 కోట్ల 85 లక్షల 37 వేల 377 నగదుతో పాటు 16 కోట్ల 70 లక్షల 35 వేల 260 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 26,576.325 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల కోడ్?ను ఉల్లంఘించినందుకు 276 మందిపై కేసులు నమోదు చేసి 274 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 582 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని తెలిపారు.

మిగతా 4లో...

- రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు
- ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు
- ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- 7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి



కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు

## అర్థరహితం

- కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం
- కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్

**కొత్తగూడెం,మే4(క్విక్ టుడే) :** రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉం డాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రం లోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవం త్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా

మిగతా 4లో...

కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ

## అండ

- సోనియా హయాంలో లాలూ తీరు దారుణం
- బీహార్ ప్రచారంలో విమర్శలు పెంచిన ప్రధాని మోడీ



**పాట్నా,మే4(క్విక్ టుడే) :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాగ్బాణాల జోరు పెరుగుతోంది. బీహార్‌లోని దర్భంగాలో శనివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఘాటు విమర్శలు చేశారు. 2002 గోద్రా రైలు దహనం ఘటనను ప్రస్తావిస్తూ, కరసేవకులను సజీవ దహనం చేసిని వారిని రక్షించేందుకు సోనియాగాంధీ హయాంలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని ఆరోపించారు. కల్లోలిత సమయాల్లో కూడా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడటం విపక్షాలకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగానే బీహార్ షెహజాదా (తేజస్వి యాదవ్) తండ్రి (లాలూ) గోద్రా రైలు దహనకాండకు పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నం చేశారని, సోనియాగాంధీ హయాంలో ఇది జరిగిందని ప్రధాని చెప్పారు. పశుగ్రాసం కుంభకోణంలో

మిగతా 4లో...

నేడు రాష్ట్రానికి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

- ఉదయం 11గంటలకు నిర్మల్‌లో ప్రచారసభ
- సాయంత్రం అలంపూర్‌లో మరో సభలో ప్రసంగం



**హైదరాబాద్,మే4(క్విక్ టుడే) :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండుసార్లు రాష్ట్రంలో రాహుల్

మిగతా 4లో...

కాంగ్రెస్ పాలనలో మార్పు

## కనిపిస్తోంది

- మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు
- వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు
- ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం
- రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం మొదలయ్యింది
- మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు
- మీట్ దప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్,మే4(క్విక్ టుడే) :** కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు.

మిగతా 4లో...



## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

- బిజెపి మాత్రమే దేశం కోసం పనిచేసే పార్టీ
- మేధావుల సదస్సులో మాజీ గవర్నర్ తమిళసై

**సంగారెడ్డి,మే4(క్విక్ టుడే) :** కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు.

మిగతా 4లో...

ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావే

## ప్రధాన నిందితుడు

- తేల్చేసిన తెలంగాణ పోలీసులు



**హైదరాబాద్,మే4(క్విక్ టుడే) :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చేశారు. ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతో కోర్టులో మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఖాకీలు నిందితుడిగా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు

మిగతా 4లో...



నిప్పులు కక్కుతున్న

## సూరీడు

46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు

వివరాలు 4లో

# బిజెపి నల్లగొండ మండల సమావేశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 4. (క్విక్ టుడే)**
బిజెపి నలగొండ మండల బూతు అధ్యక్షులు ఆ పై స్థాయి బాధ్యుల సమావేశం బిజెపి నల్లగొండ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి రెడ్డి శ్రీదేవి రెడ్డి,మండల కోఆర్డినేటర్ పోతేపాక సాంబయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బాకి నరసింహ మండల ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి ప్రమోద్ చామకూరు మహేష్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాక మల్లేష్ మండల ఉపాధ్యక్షులు కొత్తపెల్లి వెంకట్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి నందిపాటి శ్రీకాంత్ మండల మోర్చాల అధ్యక్షులు మండల కోఆర్డినేటర్స్ జిల్లా నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

# బీజేపీ 400 స్థానాలకు పైగా గెలుచుకుంటాం

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 4.(క్విక్ టుడే)**
నల్లగొండ పాతబస్తీ 12వార్డ్ పోలింగ్ బూత్ 50,51 లలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ ప్రచారం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక మునికుమార్ మాట్లాడుతూ కేంద్రం లో మరో సారి నరేంద్ర మోదీ కి మద్దతు తెలియజేయాలనీ బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి,కమలం పువ్వు మీద ఓటు వేసి గెలిపించాలని కోరుతు.. పోలింగ్ బూత్ అధ్యక్షులు.. బూత్ కో-అడినేటర్స్, %దీూా%- 2, బీజేపీ కార్యకర్తలను కలుపుకొని శనివారం ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా పెరిక మునికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఓటర్ ల దగ్గరకు వెళ్ళినప్పుడు .. ఈసారి మా ఓటు బీజేపీ కే అని.. నరేంద్ర మోదీ కి మా సంపూర్ణ మద్దతూ అని.. ఈ సారి మా ఓటు దేశ అభివృద్ధి కోసమే..అంటూ.. నల్లగొండ లో కుటుంబ రాజకీయలకు బుద్ధి చెప్పితమని.. శానపూడి సైదన్నను తప్పకుండ గెలిపించుకుంటాం అని 400 సీట్ల లో నల్లగొండ కూడా ఉంటుందని తెలుపుతూ బీజేపీ ని ఆశీర్వాదిస్తున్నారని తెలియజేసారు

# నల్లగొండ పట్టణం 5 వ వార్డులో ఇంటింటికి ప్రచారం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి..మే 4.(క్విక్ టుడే )** నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలిపించాలని బిజెపి మీడియా ఇన్చార్జ్ గడ్డం మహేష్ కోరారు. శనివారంనల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా గడ్డం మహేష్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం 5 వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలిసి భారత ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోడీ అధికారంలోకి రావడానికి మన వంతుగా మన ఓటును ఈవీఎం యందు 4 వ నెంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న భూత్ అధ్యక్షులు కార్యకర్తలు వేణు,హేమంత్,దేవ, నిఖిల్,మధు,రాజు,లక్ష్మణ్,శ్రీను ధన్రాజ్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేసి మాలోత్ కవితను గెలిపించండి

## ఉపాధి కూలీల దగ్గర ఓటు అభ్యర్థించిన జడ్పీటిసి పోశం



**పినపాక మే 4 క్విక్ టుడే న్యూస్:** ప్రజలకు ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఓట్లు అడగడానికి ప్రజల దగ్గరికి వస్తున్నారని, ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ముందుగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలను నెరవేర్చురా అని, నాయకులను నిలదీసి అడగాలని మణుగూరు జెడ్పిటిసి పోశం నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత కవిత గెలుపుకై ప్రచారానికి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లిన ఆయన మాట్లాడుతూ...రైతుల 2లక్షల రుణమాఫీ, లక్ష 116 కల్యాణలక్ష్మితో పాటు తులంబంగారం, కౌలు రైతులకు పెట్టుబడి సహాయంతో పాటు, రైతు కూలీలకు ఆర్థిక సహాయం, రైతులకు 500 బోనస్, రైతులకు పెట్టుబడి సహాయం ఎకరానికి 15,000, ప్రతి మహిళకు 2,500, యువతకు నిరుద్యోగ భృతి, అని ఎన్నో అమలు గాని హామీలు చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మీ ఓటు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కు వేసి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపచి అమూల్యమైన ఓటును కారు గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కూనవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎనిక ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ,మండల ప్రధాన కార్యదర్శి రామిడి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల రవి, మాజీ వార్డ్ మెంబర్ వీరపనేని చెన్నకేశవులు, మండల నాయకులు మడి వీరన్నబాబు, కంభంపాటి శ్రీను, వంక అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పనిభారం తగించుకుంటున్నారు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన రెవిన్యూ అధికారుల అలసత్వం
- అతి తెలివి ప్రదర్శిస్తూ రిజిస్ట్రేషన్ల నిలిపివేత
- కార్యాలయాల చుట్టూ తిరిగి అవస్థలు పడుతున్న ప్రజలు

**చెన్నూర్, మే 04. క్విక్ టుడే న్యూస్:**
పనిభారం తగ్గించుకోవడానికి రెవిన్యూ అధికారులు అతి తెలివి ప్రదర్శిస్తున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నూరు, కోటపల్లి మండలాల తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ గ్రూప్




పేరుతో మీ సేవ నిర్వాహకులతో ఓ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి స్లాట్ బుకింగ్ నిలిపివేయాలంటూ హుకుం జారీ చేయగా, పలువురు మీ సేవ నిర్వాహకులు వీరి వ్యవహారానికి సంబంధించిన పలు పోస్టులను బహిర్గతం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్లకు తీరిక లేని పక్షంలో రిజిస్ట్రేషన్ భాద్యతలు డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించాల్సి ఉన్నప్పటికీ, వారి పనిభారం తగ్గించుకోవడానికి రిజిస్ట్రేషన్లు నిలిపి వేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా వీరి వ్యవహారం తెలియని అమాయక ప్రజలు మండుటెండలో చెప్పులు అరిగేలా తిరిగి అవస్థలు పడుతున్నారని సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా తహసీల్దార్లు వారి తీరు మార్చుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ యధావిధిగా సాగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# గడప గడపకు బిజెపి ప్రచారం

## నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ -పిల్లి రామరాజు యాదవ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 4. (క్విక్ టుడే )** దేశ ప్రజలందరూ బాగుండాలంటే మోడీకి ఓటు వేయాలని నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ కోరారు. శనివారం
లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని 20,42వ వార్డు పెద్దబండ, అంబేద్కర్ కాలనీ,%ఖీజ×% కాలనీ,ఓం సాయి కాలనీ,గొల్లగూడ పరిధిలో నరేంద్ర మోడీ మూడవ సారి కూడా అధికారంలోకి కావాలని గత 10 ఏళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడప తెలియజేసి ఓటు అభ్యర్దించారు.ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో 400 సీట్లతో మోడీ అధికారంలోకి రానున్నట్లు వ్యక్తం చేశారు.అందులో నల్లగొండ పార్లమెంట్ లో బలపరిచిన అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి కూడా భారీ మెజార్టీతో గెలుపొందపోతున్నారు అని తెలియజేశారు.నల్లగొండ జిల్లాలో కుటుంబ రాజకీయ పాలనను ఆరికట్టడానికి నల్లగొండ ప్రజలందరూ ఎదురుస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బత్తులనరేష్, ఉప్పు రామకృష్ణ, కోఆర్డినేటర్స్ కమ్మంపాటి అజయ్ ,నాంపల్లి అయ్యప్ప, మహిళా నాయకురాలు బుడిగే ఝాన్సీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు బుడిగే మల్లేష్ నాంపల్లి శేఖర్,నాంపల్లి రమేష్,కి.సాయి,జక్కల విజయ్,కొత్తపల్లి సైదులు,కత్తుల నరసింహ,సముద్రాల శ్రీకాంత్,సంతోష్,జానయ్య,జక్కల గంగరాజు ,పొలం ఉపేందర్,నల్లబోతు వేణు,చింతల మహేష్,జక్కల నాగరాజు,సముద్రాల వేణు, బత్తుల ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369



PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775



PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# హొటల్ అమరావతిని ప్రారంభించిన మేయర్ జేవియర్

- బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్, కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి ..
- కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కేకే ,రంజిత్ రెడ్డి హాజరు
- ఉప్పల్ డిపో ప్రాంతంలో వెజ్, నాన్ వెజ్ హొటల్ ప్రారంభం
- హొటల్ యాజమాన్యం ఏనుగు భావానంద రెడ్డి హాజరు



**మేడిపల్లి, క్విక్ టుడే న్యూస్ :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో ప్రాంతం, వరంగల్ హైవే పిల్లర్ నెంబర్ 75, బుద్ధ నగర్ రోడ్ నెంబర్ 1లో ఏర్పాటుచేసిన హొటల్ అమరావతి వెజ్ అండ్ నాన్ వెజ్ హొటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. ఈ హొటల్ అమరావతిని ఏనుగు భగవానంద రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, శనివారం ఈ హొటల్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించి మేడిపల్లి మండల ప్రజలకు వెజ్ అండ్ నాన్ వెజ్ విత్ ఆల్ వెరైటీస్ అండ్ బ్రేక్ ఫాస్ట్ లంచ్ డిన్నర్ బిర్యానితో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను కూడా భోజన ప్రియులకు అందించడానికి సిద్ధపడ్డారు. ఈ మేరకు మేయర్ జేవియర్ మాట్లాడుతూ.. మా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో హొటల్ అమరావతిని మా చేతుల మీదుగా ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉందని, జంట కార్పొరేషన్ ప్రజలకు అన్ని రకాల వెజ్ అండ్ నాన్ వెజ్ తో పాటు 3 పూటలా ఫుడ్ అందించడానికి ముందుకు వచ్చిన హొటల్ యాజమాన్యం ఏనుగు భవానంద రెడ్డి వారి బృందాన్ని ప్రత్యేకించి అభినందించారు. అనంతరం మరో ముఖద్వారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగేటీ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ మాట్లాడుతూ.. మా ప్రాంతంలో హొటల్ అమరావతి రావడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ, హొటల్ అమరావతి యాజమాన్యానికి వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కవిడ కుమార్, రంజిత్ రెడ్డిలు మాట్లాడుతూ.. మా ప్రాంతంలో హొటల్ అమరావతి ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, వారికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని, మాకు అవసరమైతే క్యాటరింగ్ కూడా తీసుకుంటామని, హొటల్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎల్లప్పుడూ వారికి చేదోడువాదోడుగా మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హొటల్ యాజమాన్యం ఏనుగు భవానంద రెడ్డి మాట్లాడుతూ.. మాకు ఏఎస్ రావు నగర్ తదితర ప్రాంతాల్లో రాఘవేంద్ర హొటల్స్ ఉన్నాయని, మేడిపల్లి మండలం బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ ల ప్రజలకు మంచి రుచికరమైన ఆల్ వెరైటీస్ తో కూడిన భోజనం ఏర్పాటు చేయాలనే ఆలోచన మేరకు వరంగల్ హైవే ఉప్పల్ డిపో బుద్ధ నగర్ ప్రాంతంలో పాత సాయి బేకరీ స్థానంలో మళ్ళీ కొత్తగా రూపుదిద్దుకొని హొటల్ అమరావతిని స్థాపించడం జరిగిందని, మా హొటల్ లో ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ తో పాటు బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఉదయం నుండి సాయంత్రం వరకు భోజన ప్రియులకు అన్ని రకాల వెరైటీస్ అందించడం కోసం ముందుకు వచ్చామని, ఈ ప్రాంతంలోని భోజన ప్రియులు, యువత, కుటుంబ సమేతంగా వచ్చి మా హొటల్లో భోజనం చేయవచ్చని, పార్సెల్ కూడా ఉంటాయని, క్యాటరింగ్ కూడా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పిట్టల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండిరాళ్ల భాస్కర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్ ఖాన్, హొటల్ యాజమాన్యం వారి వైపు నుండి యాదగిరి రెడ్డి, బొంధుగుల కవిత సురేష్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, ఇసుక కొండల్ రెడ్డి, నర్సింగోజ్ మనీష్%స్త్ర% కుమార్, పోతంశెట్టి భరత్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలు పార్టీల నేతలు, యువత తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలి

**- ఉమ్మడి నల్లగొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 4. (క్విక్ టుడే )**
భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డితో కలిసి జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఇతర నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటిదాకా బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ, కేవలం కొద్దిమంది కార్పొరేట్లకు మాత్రమే సహకరిస్తోందని పేర్కొన్నారు. కేంద్రంలో తప్పనిసరిగా ఈ దఫా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని హస్తం గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను స్వయంగా కలిసి కరపత్రాలు అందజేయడంతో పాటు, కాంగ్రెస్ కు ఓటు వేయాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెరుకు అచ్చయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి, గుండు వసంత బసవయ్య, పీఏసీఎష్ డైరెక్టర్ చింతల శ్రీనివాస రెడ్డి, చెరుకు బాలరాజు గౌడ్, చింతల భూపాల్ రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అరిగే నర్సింహా, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సభను విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షుడు డా" నాగం వర్షిత్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 4. (క్విక్ టుడే )**బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడోసారి గెలుపొంది మోడీ హ్యాట్రిక్ ప్రధానమంత్రి కావాలని చెప్పి యావత్ నల్గొండ ప్రజలకు కోరుకున్న తరుణంలో కేంద్ర పార్టీ రాష్ట్ర పార్టీ కూడా నల్గొండ పార్లమెంటు సెగ్మెంట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టింది అందులో భాగంగానే మా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఈ నెల 6న సోమవారం మ" 3:30 కి ఔట్ డోర్ స్టేడియం లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు తర్వాత ఇంకొక మీటింగ్ ఉంటది ఈ పార్లమెంట్ సెగ్మెంట్లో మూడు బహిరంగ సభలు ఉండబోతాయి వాటికి సంబంధించి కూడా కేంద్ర స్టార్ కంపైనర్స్ పాల్గొనున్నారు అందులో భాగంగా యోగి ఆదిత్యనాథ్ కూడా వచ్చే అవకాశం ఉన్నది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి మోది పర్యటనలో కూడా ఉండొచ్చు భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంటు సెగ్మెంట్ గెలిపించుకోవాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు నల్గొండ పార్లమెంటు గెలుపును ఎవరు కూడా ఆపలేరని ఈ సందర్భంగా తెలిపారునల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ఎక్కడికి పోయినా ఎవరితో మాట్లాడిన భారతీయ జనతా పార్టీ గెలపు తథ్యం భారతీయ జనతా పార్టీ గెలుస్తుంది అని సత్యాన్ని జీర్ణుకోలేక భయపడి అందరు ఈ రోజు రకరకాలు మాట్లాడతాఉన్నారు ఉత్తమకుమార్ రెడ్డి గారు యంపి గా గెలిచినాక కనపడకుండా పోయి ఆయన ఇన్చార్జి గా ఉన్న ఇపుడు నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ని గెలిపించుకుంటాడట చూడండి మీరు ఒక్కసారి ఆలోచించండి ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ఎంపీగా ఉత్తంకుమార్ రెడ్డి ఏమన్నా చేసిండా నలగొండకు ఒక్క రూపాయి పని అయిన చెసిండా ఏమైన పెట్టుబడులు తీసుకొని వచ్చిండ నల్లగొండకి మీరు ఆలోచించండి మన నల్లగొండ గురించి గానీ నల్లగొండ సమస్యల గురించి గానీ పార్లమెంట్లో ఒక్కసారైనా మాట్లాడినడా అని ఆలోచించండి ఏ రోజు కూడా అభివృద్ధి కోసం మాట్లాడలేదు తండ్రి పేరు చెప్పుకొని తాతల పేరు చెప్పుకొని రాహుల్ గాంధీ దగ్గర నుంచి రఘువీర్ దాకా వారసత్వ రాజకీయాలు చేస్తున్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే విలేకరుల సమావేశం పెట్టండి ఈ నల్లగొండ జిల్లాకి నల్లగొండ పార్లమెంటుకి మీరేం చేశారో ఏం నిధులు తీసుకొచ్చారో చెప్పలి ఎవరు ఏమి చేయలేదు దాని గురించి మాట్లాడదాం అంతేగాని సమస్యల అవగాహన లేనీ వారు ఏమి తెలవని ఈరోజు సడన్గా ఎక్కడో వచ్చిన నాయకులకి ఓట్లు వేయటానికి సిద్ధంగా లేరు ఓట్లు అడగటానికి అసలు మీకు హక్కు లేదని చెప్పారు దాంతోపాటు ఈరోజు ఎక్కడికి పోయిన భారతీయ జనతా పార్టీ కచ్చితంగా 2 లక్షల మెజార్టీతో గెలిస్తే ఎందుకంటే ఈరోజు ఆ వాతావరణం ఉంది ప్రతి ఒక్కరూ దేశ హితాన్ని కాంక్షించడం దేశ అభివృద్ధిని కావాలనుకుంటుంది

ఈ దేశంలో ఉగ్రవాదం ఉండకూడదు ఈ దేశం ప్రశాంతంగా బతకాలను దేశాన్ని నిజంగా ప్రేమించే ప్రతి ఒక్కళ్ళు ఈరోజు భారతీయ జనతా పార్టీకి ఓటేయటానికి సిద్ధంగా ఉన్నారు పిల్లల భవిష్యత్తు కోసం భావితరాల భవిష్యత్తు కోసం ఈసారి పార్టీలు చూడట్లే మతాలు చూడట్లే కులాలు చూడట్లే ఎంతసేపటికి ఒకటే ఒకటి మోడీ గారు మూడోసారి ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కమలం గుర్తు ఓటు వేసి మూడో తారీకు నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయడం లక్ష్యంగా ప్రజలు కోరుకుంటున్నారు నల్లగొండ పార్లమెంటు 2 లక్షల నుంచి 5 లక్షల మెజారిటీతో గెలిపించే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్న నల్గొండ ప్రజలు మా కార్యకర్తలు 45 డిగ్రీల ఎండలు ఉన్న మొక్కవోని దీక్షతో ప్రతి బూతులు ప్రచారం చేస్తూ ఉన్నారు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను 400 సీట్లలో నల్లగొండ కూడా ఒకటి గెలవబోతున్నది.

కావునఈ నెల 6.న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా గ బారి బహిరంగ సభ కలదు కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ గడ్డం మహేష్ , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ యువ మోర్చ ప్రధాన కార్యదర్శి రేబిల్లి కిరణ్ గారు యువ మోర్చ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.....

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా ప్రకటన లపై ప్రత్యేక నిఘా

## జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 4. (క్విక్ టుడే)**
పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా సోషల్ మీడియాలో పెట్టే వివిధ పోస్ట్ ల పైన నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తూన్న మని జిల్లా ఎస్పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని సంబంధిత రాజకీయ పార్టీలపై,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు,విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు,మత, కులాల పరంగా రెచ్చ గొట్టే పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులను పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో బాగంగా పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకారం సెక్షన్స్ 188, 505(2) ఆఫ్ IPC, మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 మరియు information technology act2000 సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

# ఘనంగా కసిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 4. (క్విక్ టుడే )**
ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, బీబీనగర్ ఎంపీటీసీ సభ్యుడు గోలి నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వసంత బసవయ్య, కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడక్, బాలరాజ్ గౌడ్, భూపాల్ రెడ్డి, నర్సింహ, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 4. (క్విక్ టుడే )** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు సేవాదళ్ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ ఏరియాలో పూల దుకాణం మెయిన్ రోడ్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పాంచ్ గ్యారెంటీ కార్డు ప్రతి ఇంటికి, షాపులో ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగింది అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఇక్కడ భువనగిరి ఎంపీ అభ్యర్థి గెలుపు కొరకు గడపగడప కు పాంప్లెట్ కరపత్రం గ్యారెంటీ కార్డు ఇచ్చి గ్యాస్ సిలిండర్ 500 ఉచిత కరెంటు ఉచిత ప్రయాణం రాబోయే రోజుల్లో ఆగస్టు 15 రైతులకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రుణమాఫీ ఇంకెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ గెలుపు కొరకు అందరం కష్టపడి పనిచేసి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ సోమ రవీందర్ రెడ్డి, రఘు బాబు, ఓబీసీ సెల్ అధ్యక్షులు కాలియా నాగరాజ్, పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్, వేశాల రాజు, సీనియర్ నాయకులు నరాల జంగయ్య పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 4. (క్విక్ టుడే )**నలగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం సీతారాంపురం 44వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో ఇండియా సర్కార్ 400 సీట్లతో ఏర్పడుతుందని అందులో నల్గొండ పార్లమెంటు కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు పార్టీలో కూడా వాళ్ళ యొక్క కుటుంబ సభ్యులకు టికెట్ ఇప్పిచ్చుకోవడం జరిగింది, ఇటువంటి ప్రజా ప్రతినిధి అనుభవం లేని వ్యక్తులు. ఇటు బిజెపి అభ్యర్థి హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు అనేక విధాలుగా హుజూర్నగర్ నియోజకవర్గం నీ అభివృద్ధి చేశారు.
కేంద్రంలో నరేంద్ర మోడీ గారు గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పదంలో ప్రపంచంలోనే భారత్ ను తొలి స్థానంలో నిలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రమణ మహేష్ ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయి)

## ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

376 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఎంసిసి ఉల్లంఘనలపై 38 ఫిర్యాదులు రాగా, అన్నింటిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారి.కేవలం గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.14 లక్షల 582 నగదు, 3,55,584/-రూపాయల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 59.76 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, 6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 7 ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 5,75,58,955/-, పోలీస్, ఐటి శాఖ ద్వారా రూ.15,79,84,182/-, ఎస్ఎస్?టి బృందాల ద్వారా రూ.29,94,240/- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్థరహితం

బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందకు కాంగ్రెస్‌ను గెలిపించాల న్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన థర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటు లోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్ కి వెళ్లి వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు. సింగరేణి నీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో ఆప్టాల్ మీరు ఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా? అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో , మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

## కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ అండ

దోషి అయిన లాలూ అప్పుడు రైల్వే శాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఒక దర్యాప్తు కమిటీని కూడా వేశారని, గోద్రా అమానుష ఘటనకు పాల్పడినట్టు చెబుతున్న వారిపై క్రిమినల్ ఆరోపణల్లో నిజం లేదంటూ నివేదిక తెప్పించుకున్నారని, అయితే ఆ నివేదికను కోర్టు చెత్తబుట్టలో పడేసిందని మోదీ చెప్పారు. రాహుల్, తేజస్వి యాదవ్ పేర్లను ప్రధాని నేరుగా ప్రస్తావించకుండా వారిపై వ్యంగ్యోక్తులు గుప్పించారు. 'ఢిల్లీలో ఒక యువరాజు ఉన్నాడు. పాట్నాలో కూడా ఒక యువరాజు ఉన్నాడు. ఒక యువరాజు చిన్నప్పటి నుంచి ఈ దేశాన్ని తన రాజ్యంగా అనుకుంటూ ఉంటాడు. మరో యువరాజు బీహార్ తన రాజ్యం అనుకుంటాడు. ఇద్దరి రిపోర్టు కార్డులు కూడా ఒక్కటే. స్కాములు, ఆటవిక పాలన తప్ప వారి ప్రోగ్రెస్ కార్డులో ఏవీ కనిపించవు' అని మోదీ విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు అంటూ రిజర్వేషన్ల అంశాన్ని 'ఇండియా' కూటమి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. మతం పేరుతో రిజర్వేషన్లు ఉండరాదనే బాబా సాహెబ్ అంబేద్కర్, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయాలకు భిన్నంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని తప్పుపట్టారు.

### ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావే ప్రధాన నిందితుడు

నిర్ధారించారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ధ్వంసంలో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అని.. ఆయన ఆదేశాలతోనే ప్రణీత్ రావు హార్డ్ డిస్క్ ధ్వంసం చేసినట్లు విచారణలో బయటపడింది. ప్రభాకర్ రావు చెప్పిన నెంబర్లను ప్రణీత్ రావు టాపింగ్ చేసినట్లు బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత ప్రభాకర్ రావు అమెరికా వెళ్ళిపోయారు. దీంతో ప్రభాకర్ రావు కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.

## నిప్పులు కక్కుతున్న సూరీడు

### 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు



**హైదరాబాద్,మే4:**రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేటి వరకు రాష్ట్రంలో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరిస్తోంది. అత్యధికంగా జగిత్యాల జిల్లా అల్లిపూర్‌లో 46.8 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా వీణవంకలో 46.8, నల్లగొండ జిల్లా తెల్దేవారపల్లెలో 46.7, నారాయణపేట జిల్లా ఉట్కూర్‌లో 46.4, నిజామాబాద్ జిల్లా జకోరాలో 46.4, మంచిర్యాల జిల్లా నాస్పూర్‌లో 46.3, పెద్దపల్లి జిల్లా ఈసల తక్కళ్లపల్లిలో 46.1, కామారెడ్డి జిల్లా ఏలుపుగొండలో 45.9, జోగులాంబ గద్వాల జిల్లా వడ్డపల్లిలో 45.9, మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేమాన్‌లో 45.8, సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

## గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల

# సుందరంగా తీర్చిదిద్దండి

- విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకూడదు..
- పాఠశాల మైనర్ రిపేర్లు త్వరితగతిన పనులు ప్రారంభించండి..
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్.

**పినపాక మే 4 క్విక్ టు డే న్యూస్**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థినిలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ కోరారు.బూర్గంపాడు మండలంలోని ఎస్ టి జి హెచ్ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాన్నిఆయన పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో ఏర్పాటుచేసిన ఫ్యాన్, ట్యూబ్ లైట్లను విద్యార్థులకు సమకూర్చిన మంచాలను, అలాగే పాఠశాలల్లో డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ మరియు టాయిలెట్లు, బాత్రూంలను, పాఠశాల సీలింగును ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించే జూన్ 12 నాటి కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. విద్యార్థినులు వేసవి సెలవులలో ఊర్లకు వెళ్లి, తిరిగి పాఠశాలలకు వచ్చేనాటికి ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సుందరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు , పిల్లలకు ఇంటిని మరిపించేలా ఏర్పాట్లు చేయాలని,విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికీ మంచాలు సమకూర్చాలని ,అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు.,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత ప్లేట్లు కడుక్కోవడానికి ఏర్పాటు చేసిన ట్యాంకును పరిశీలించి, ట్యాంక్ చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా చూసుకోవాలని తెలిపారు. అలాగే సమకూర్చిన డబుల్ కాట్ మంచాలను రెండుగా విడదీసి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ను ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రహరీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్ వాష్ చేయించాలని, ప్రతి తరగతి గదిలో తప్పనిసరిగా ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు అమర్చాలని నాలుగు బెడ్లకు కలిపి తప్పనిసరిగా ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాల ఆవరణ చుట్టు సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటికి పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్ల పనులు ప్రారంభించాలని, పనులను హెచ్ఎం స్థానికంగా ఉండి నాసిరకంగా పనులు కాకుండా నాణ్యతగా ఉండేటట్టు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలల్లోని టాయిలెట్లు, బాత్రూంలు, ట్యాంకులు, విద్యార్థినిలు ప్లేట్లు మరియు బట్టలు ఉతకడానికి ఏర్పాటుచేసిన పంపులు పరిశీలించి, విద్యార్థినిల కొరకు తప్పనిసరిగా బట్టలు ఉతుక్కోవడానికి దోబీ ఘాట్ నిర్మించాలని, పాఠశాల ఆవరణ ముందు ఖాళీగా ఉన్న ప్రదేశంలో స్టాప్ కొరకు రెస్ట్ రూమ్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల మరియు వసతిగృహం హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. 'చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా' అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

## నేడు రాష్ట్రానికి

ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది.ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు.

అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది

ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కవ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేడు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు.రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లీ కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు.

## పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు

### రేవంత్‌వి చిల్లర మాటలు..ఉద్దెర పనులు మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**రాజన్న సిరిసిల్ల,మే4:** తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక



నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి.. మీకు దమ్ముంటే 6 వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు.. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు.. రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు.. ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

# ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తాం

### - చంద్రబాబు లాగా మోసం చేసే వ్యక్తిని కాదు

### - ఎన్డీఎలో కొనసాగుతే మైనార్టీలపై దొంగప్రేమ - నెల్లూరు ప్రచారంలో విమర్శలు గుప్పించిన జగన్

**నెల్లూరు,మే4:** నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడు. ఓ వైపు ఎన్డీఏలో కొనసాగుతూ మరో వైపు మైనార్టీలపై దొంగప్రేమ కురిపిస్తున్నాడని అంటూ చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం సెంటర్‌లో బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉంటా.. తాము 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వెనుకబాటుకు గురైన వారి రిజర్వేషన్లు తొలగించడం కరెక్టేనా?. ఆరునూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే. ముస్లింలకు మత ప్రాతిపదికన 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు. వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చిన రిజర్వేషన్లు ఇవి. మళ్లీ ముస్లింల కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడు. చంద్రబాబు ఓ ముదిరిపోయిన తొండ. ఇది కాదా ఊసరవెల్లి రాజకీయం, ముస్లిం రిజర్వేషన్లకు చంద్రబాబు కట్టుబడి ఉన్నారా?' అంటూ సీఎం జగన్ నిలదీశారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్తును నిర్ణయిస్తాయని.. మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగబోతుందని సీఎం అన్నారు. బాబు మోసాలకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా అంటూ పిలుపునిచ్చారు. లంచాలు, వివక్ష లేకుండా బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నాం. జగన్ పాలనలో అభివృద్ధి లేదని విష ప్రచారం చేస్తున్నారు.' అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కడుతున్నాం, ఇది కాదా అభివృద్ధి?. కొత్త 4 పోర్టులు



నిర్మిస్తున్నాం, ఫిషింగ్ హార్బర్‌లు నిర్మిస్తున్నాం.. ఇది కాదా అభివృద్ధి?. పిల్లలకు ట్యాబులు ఇస్తారని ఎవరైనా ఊహించారా?. క్వాలిటీ చదువులు అభివృద్ధి కాదా?. ఇంటి వద్దకే పెన్షన్, ఇంటి వద్దకే రేషన్. 14 ఏళ్లలో ఏరోజైనా ఇలాంటి అభివృద్ధి చేశారా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 6వ తరగతి నుంచి డిజిటల్ బోధన, గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ గ్రామ, వార్డు సచివాలయాలు. రైతులకు అండగా ఆర్‌బీకే వ్యవస్థను నెలకొల్పాం. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చాం' అని సీఎం చెప్పారు. వెలిగొండలో రెండు టన్నెళ్లు పూర్తి చేశాం. ప్రకాశం జిల్లాకు నీళ్లు తరలిస్తాం. వెలిగొండ, శ్రీశైలం నుంచి నీళ్లు రాక ఎ÷-లోరైడ్‌తో జనం ఇబ్బంది పడుతుంటే ఏనాడైనా చంద్రబాబు పట్టించుకున్నాడా?. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్‌వన్‌గా నిలిచాం. మా పాలనలో రూ. 2లక్షల 70వేలు కోట్లను ప్రజల ఖాతాల్లో వేశాం. ఎంఎస్ఎంఈ లకు తోడుగా ఉన్నాం. చంద్రబాబు హయాంలో రూ.32 వేల కోట్లు పెట్టబడులు వస్తే.. మీ బిడ్డ జగన్ హయాంలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఈ అభివృద్ధి అంతా చంద్రబాబుకు కనిపించడం లేదా?' అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

# దేశంలో మళ్లీ ఎన్డీఎదే అధికారం

### - మళ్లీ ప్రధానిగా మోడీయే ఖాయం - ఎపిలోనూ కూటమిదే విజయం

### - హోదా కారణంగానే బిజెపితో విభేదించా - జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు - జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు

**అమరావతి,మే4:** ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిదే గెలుపు అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, ఎపిలోనూ ఎన్డీఎ విజయం ఖాయమని అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని ఆయన అభివర్ణించారు. శనివారం విజయవాడలో జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారా చంద్రబాబు నాయుడు పలు అసక్తికర అంశాలు తెలిపారు.రానున్న ఎన్నికల్లో మళ్లీ నరేంద్ర మోదీనే వస్తారని.. ఇది 100 శాతం నిజమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందా? అని ప్రశ్నించగా.. ఎన్డీయేనే అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. 2019కి ముందు ఎన్డీయే నుంచి ఎందుకు బయటకు వచ్చారని ప్రశ్నించగా.. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన సమయంలో పలు అంశాలు అమలు చేసినా.. రాష్ట్రానికి మాత్రం ప్రత్యేక హోదా అయితే ఇవ్వలేదన్నారు. ఆ క్రమంలో వారితో విభేదించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అదే క్రమంలో ప్రతిపక్షనేతగా వైయస్ జగన్.. తాను అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకు వస్తానంటూ ప్రజలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ తర్వాత ఏం జరిగిందని చంద్రబాబు ప్రశ్నించారు. కానీ నరేంద్ర మోదీతో పోల్చుతూ.. రాహుల్ గాంధీకి మద్దతు అయితే ఇవ్వలేదని అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆ క్రమంలో ప్రత్యేక హోదా కోసమే.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏతో విభేదించామని చంద్రబాబు మరోసారి పునరుద్ఘాటించారు. ఇక ప్రధాని మోదీ, చంద్రబాబు ఇద్దరు అభివృద్ధి కొరకే పని చేస్తారా? అంటే అవునని చంద్రబాబు సమాధానం ఇచ్చారు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించేందుకే మోదీతో కలిశారా?



అంటే జగన్ మోహన్ రెడ్డి ఏమిటని ప్రశ్నించారు. అంతేకాదు.. అతడు రాజకీయంగా చేసింది ఏమిటని చంద్రబాబు నిలదీశారు. మోదీ బలమైన నాయకుడు అని మీరు భావిస్తున్నారా? ఆ క్రమంలో కేంద్రానికి మద్దతు ఇస్తున్నారా? ఆ క్రమంలోనే తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మద్దతు ఇస్తుందని భావిస్తున్నారా? అంటే అవునని చంద్రబాబు ఈ సందర్భంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం ఒకరి కోసం ఒకరు పని చేసుకొనే విధంగా ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఆ క్రమంలో ప్రతీ విషయంలో అభివృద్ధి జరగాలన్నారు. కేంద్రంలో మోదీ వచ్చి.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి వస్తే.. ఎన్డీఏ కూటమిలో మీరు భాగస్వాములవుతారా ? అని ప్రశ్నించగా.. ఒకానొక సమయంలో లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించిందని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే ఎటువంటి పరిస్థితుల్లో కేంద్ర మంత్రి పదవులు కోసం టీడీపీ బేరాలాడిన సందర్భాలు అయితే లేవన్నారు. ఇక తన ఎజెండా కేవలం అభివృద్ధి మాత్రమేనని.. అదీకూడా ఎప్పుడు ఆ అభివృద్ధినే ఆకాంక్షిస్తానని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చాలా క్లియర్‌గా ఉందన్నారు. అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో చోటు చేసుకున్న పరిణామాలపై చంద్రబాబును ప్రశ్నించగా.. ఆ సమయంలో కొన్ని సెంటిమెంట్లు చాలా బలంగా పని చేస్తాయన్నారు. అయితే ఎన్నికల్లో గెలుపు ఓటములు ఆయా పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.అదే సమయంలో మనం ఏమి చెప్పినా ప్రజలు సరిగ్గా అర్థం చేసుకునే పరిస్థితి ఉండదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆ క్రమంలోనే గత ఎన్నికల్లో ఓటమిపాలయ్యామన్నారు. భారత రాజకీయాల్లో సరికొత్త జోడి మోదీ, బాబు విజయం సాధిస్తారా? అని ప్రశ్నించగా.. కేంద్రంలో మోదీ, ఇక్కడ ఎన్డీఏ అంటూ చంద్రబాబు సమాధానం ఇచ్చారు. అయితే ఇది వంద శాతమా అంటే.. వెయ్యి శాతమంటూ చంద్రబాబు చమత్కరించారు.

# జగన్ మానసిక పరిస్థితి చూస్తే బాధేస్తుంది

### - చంద్రబాబుతో చేతులు కలిపినట్లు ఆరోపిస్తారా - అద్దం పంపిస్తున్నా..ఒకసారి మొహం చూసుకోండి

### - నేను ఎవరో కంట్రోల్ చేస్తే కంట్రోల్ అయ్యేదానిని కాదు - మీడియా సమావేశంలో జగన్‌పై షర్మిల ఘాటు విమర్శలు

**కడప,మే4:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్ మానసిక పరిస్థితి చూస్తుంటే తనకు భయంగా ఉందని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఫైర్ అయ్యారు. 'జగన్ మానసిక పరిస్థితి గురించి నాకు భయంగా ఉంది. అద్దం పంపిస్తున్నా.. మీకు మీ మొహం కనిపిస్తుందా? చంద్రబాబు ఫేస్ కనిపిస్తుందా ? నేను చంద్రబాబుతో చేతులు కలిపినట్లు.. కంట్రోల్ చేస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క సాక్ష్యం అయినా.. ఒక్క ఆధారం అయినా చూపించగలరా ? జగన్ భ్రమలో ఉన్నాడు. జగన్ ఏదో ఊహల్లో ఉన్నట్లు ఉంది. జగన్ వైఖరి మాలోకంను తలపిస్తుంది. నా జన్మకి నేను చంద్రబాబును ఒక్కసారి మాత్రమే కలిశాను. అదికూడా నా కొడుకు పెళ్లికి పిలవడానికి మాత్రమే వెళ్లాను. ఆనాడు వైఎస్ఆర్ కూడా పెళ్లి కార్డు ఇవ్వడానికి వెళ్ళారు. ఆ స్ఫూర్తితోనే నేను చంద్రబాబును పెళ్లికి పిలవడానికి వెళ్లాను. నేను 5 నిమిషాలు కూడా ఏనాడూ బాబుతో మాట్లాడలేదు.' అని షర్మిల చెప్పుకొచ్చారు. 'నేను చంద్రబాబు చెప్తేనే నీకోసం 3200 కిమీ పాదయాత్ర చేశానా ? 'బాయ్ బాయ్ బాబు' అనే క్యాంపెయిన్ చేశానా? సునీత, రేవంత్ కూడా చంద్రబాబు చెప్పినట్లు వింటారట. బీజేపీ పొత్తు కూడా చంద్రబాబు మ్యానేజ్ చేశాడట. చంద్రబాబు ఎంత పవర్ ఫుల్ అయ్యారో.. ఆయనను పెద్ద చేసి చూపిస్తున్నారో ఆలోచన చేయాలి. జగన్ మానసిక పరిస్థితిపై నాకు ఆందోళనగా ఉంది. జగన్ గారు.. మీరు అద్దం చూస్కోండి.. మీకు మీ మొహం కనిపిస్తుందా? చంద్రబాబు మొహం కనిపిస్తుందా? సునీత చేస్తున్న న్యాయ పోరాటం మీకు కనిపించడం లేదా ? హత్య వెనుక అవినాష్ రెడ్డి హస్తం, మీ హస్తం లేకుంటే మీకు భయం ఎందుకు?' అని సీఎం జగన్‌ను షర్మిల నిలదీశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ పేరును సీబీఐ చార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్ కాదని మరోమారు స్పష్టం చేశారు. సీబీఐ చార్జిషీట్‌లో పేరు చేర్పించింది జగన్ అని పునరుద్ఘాటించారు. పొన్నవోలుతో పిటీషన్ వేయించి మరి చేర్పించాడు. నిజానికి కేసు వేసింది మాజీ మంత్రి శంకర్ రావు.. కానీ ఈ కేసు చెల్లలేదు. ఎర్రంనాయుడు వేసిన పిటీషన్‌ను కోర్టు ఇంప్లేడ్ చేసింది. విచారణ చేయమని మాత్రమే అనాడు కోర్టు చెప్పింది. కానీ వైఎస్ఆర్ పేరును అప్పుడు పిటీషన్‌లో చేర్చలేదు. పొన్నవోలు సుధాకర్‌తో సుప్రీం కోర్టు వరకు వెళ్లి పేరు పెట్టించారు. ఇదే నిజం. తారు మారు చేసే ప్రయత్నం చేసినా నిజం దాగదు.గిఫ్ట్ గా అడ్వకేట్ జనరల్ పదవి కూడా ఇచ్చారు. సీఎం అయిన 6 రోజులకే అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. మూడుసార్లు చార్జీ షీట్‌లో పెట్టాలి అనుకున్న వ్యక్తికి మీరు పదవి ఇచ్చారు. ఏ సంబంధం లేకుంటే ఎందుకు ఇస్తారు. కళ్ళకు ఎదుట అందరికీ స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్‌కి సీబీఐ ఛార్జ్ షీట్‌కి సంబంధం లేదు. మమ్మల్ని ఈ విషయంలో ఊసరవెల్లి అంటున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిందని నేను చెప్పినట్లు వీడియోలు ప్లే చేస్తున్నారు. నిజానికి ఆరోజు నాకు నిజం తెలియదు. నేను కాంగ్రెస్ పెట్టించింది అనుకున్నాను. సోనియాను కలిశాక అసలు విషయం తెలుసుకున్నాను. సోనియా నాతో మేము ఎందుకు పెడతాం అని చెప్పారు. ఈ మధ్య ఉండవల్లి అరుణ్ కుమార్‌ను కలసినప్పుడు కూడా తెలుసుకున్నాను. జగన్ కావాలని పెట్టించినట్లు ఉండవల్లి స్పష్టం చేశారు. అన్ని నిజాలు తెలుసుకున్న తర్వాతనే నేను కాంగ్రెస్ పెట్టలేదు అని చెప్తున్నాను. వైఎస్ఆర్ మరణం వెనుక రిలయన్స్ హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి. జగన్ కూడా ఆరోపణలు చేశారు. రిలియన్స్ ఆస్తులను ధ్వంసం చేశారు.జగన్ సిఎం అయ్యాక రిలియన్స్ చెప్పిన వాళ్లకు రాజ్యసభ ఇచ్చారు. తాను చెప్పింది అబద్ధం అని నిరూపించుకున్నారని షర్మిల వివరించారు. వివేకా హత్య తర్వాత చంద్రబాబు హస్తం ఉందని ఆరోపణ చేశాడు. సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశాడు. సీఎం అయ్యాక సీబీఐ విచారణ వద్దు అన్నారు.నిజంగా చంద్రబాబు హస్తం ఉంటే ఎందుకు



సీబీఐ విచారణ వద్దు అన్నారో చెప్పాలన్నారు. మీరు అప్పుడొక మాట.. ఇప్పుడు ఒక మాట మాట్లాడారు. సొంత తండ్రి పేరును ఎఫ్ఐఆర్‌లో పెట్టించిన వ్యక్తికి మీరు పదవి ఇస్తారా ?మీకు మీరు ఒకసారి ఆలోచన చేయండని షర్మిల అన్నారు. ఈ మధ్య జగన్ నేషనల్ మీడియాకి ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. నేను చంద్రబాబు మనిషి అంటున్నాడు. నన్ను చంద్రబాబు కంట్రోల్ చేస్తున్నాడట.నేను బాబు మాట వింటున్నానట. నేను వైఎస్ఆర్ బిడ్డను.. నేను ఎంత మొండి దాన్నో జగన్‌కి తెలుసు. నేను ఎవరో కంట్రోల్ చేస్తే తిరిగే వ్యక్తిని కాదు.నాకు ఎవరో ఏదో చెప్తే నమ్మే వ్యక్తిని కాదని ఆమె స్పష్టం చేశారు.

## ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డిపిఆర్

**హైదరాబాద్,మే4:** లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభమైన 2017 నవంబర్ 28 నుంచి ఈనెల 2 వరకు 54 కోట్ల మంది ప్రయాణించారని, తద్వారా వివిధ వాహనాల్లో 14.05 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేశామని చెప్పారు. గత ఫిబ్రవరి 2 వరకు 50 కోట్ల మంది ప్రయాణికుల మైలురాయి చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉత్సవాలు నిర్వహించారు.

తరచుగా మెట్రోలో ప్రయాణించే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 'గ్రీన్ మైల్ రాయల్టీ క్లబ్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో నడిచే ఏకైక మెట్రో రైలు హైదరాబాద్‌లో మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలను కలుపుతూ మెట్రోను నడపాలని సీఎం సూచించారని, ఆ మేరకు మెట్రోను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## బిఆర్‌ఎస్‌కు నున్న రమణ రాజీనామా

### ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేశారని ఆరోపణ

**మహబూబాబాద్,మే4:** ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మాజీ మంత్రులు .సత్యవతి రాథోడ్, రేడ్యా నాయక్ ప్రధాన అనుచరుడు డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ మండల ఆధ్యక్షుడు పార్టీ నున్న రమణ రాజీనామా చేశారు. తనను ఆర్థిక పరంగా వాడుకుని వదిలేశారని ఆరోపించారు.తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని మాజీ మంత్రుల హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పి తన దగ్గర డబ్బులు ఖర్చు పెట్టించారని చెప్పారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ను కోరారు. ఆర్థిక పరంగా నన్ను బాగ నష్టపరిచారని తెలిపారు. ఈ విషయం ఎవరికి చేప్పిన పట్టించుకోవటం లేదని మనోవేదనకు గూరై బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశానని తచెప్పారు. త్వరలో ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని నున్న రమణ తెలిపారు.

## ఎండలకు ప్రైవేట్ బస్సులో మంటలు

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

**అన్నమయ్య,మే4:** ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా తెలుగు రాష్టాల్లో చాలా చోట్ల ఎండలు 45డిగ్రీలు దాటిపోతున్నాయి. ఈ ఏడాది 50డిగ్రీలు చేరినా కూడా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఎండ వేడికి తట్టుకోలేక జనం ఇంటి నుండి బయటకు రావటం చాలా వరకు తగ్గించేశారు. అత్యవసరమైతే తప్ప బయట అడుగుపెట్టడం లేదు. తప్పనిసరైన పరిస్థితిలో బయట తిరుగుతున్న వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. మరో పక్క ఎండల దాటికి బస్సులు కూడా ప్రమాదకరంగా మారుతున్నాయి. విపరీతంగా పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల బస్సుల్లో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో షార్ట్ సర్క్యూట్ వల్ల బస్సులో ఓ ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించటంతో తృటిలో ప్రమాదం తప్పింది. బస్సుకు సమీపంలో ఉన్న పోలీసులు, స్థానికులు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేయటంతో పెను ప్రమాదం తప్పింది.

## పాతిపెట్టాలనుకున్న..
## పసిగుడ్డును కాపాడిన వైద్యులు

**వరంగల్,మే4:** అప్పుడే పుట్టిన ఓ పసి గుడ్డును భూమిలో పాతిపెట్టి చంపాలని చూశారు. దీనిని ఓ లారీ డ్రైవర్ గమనించి, స్థానికులకు సమాచారం ఇవ్వడంతో శిశువు ప్రాణాలు దక్కాయి. హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ శివారులో అప్పుడే ఓ పుట్టిన నవజాత శిశువును గుర్తు తెలియని వ్యక్తులు పాతిపెట్టారు. కాగా పక్కనే ఉన్న ఓ లారీ డ్రైవర్ భూమిలో శిశువు కదలికలను గమనించి, స్థానికులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకుని మట్టిలో నుంచి పసి గుడ్డును బయటకు తీశారు. ప్రాణంతోనే ఉండటంతో వెంటనే నీళ్లతో శుభ్రం చేసి వరంగల్ ఎంజీఎం తరలించగా డాక్టర్లు సరైన చికిత్స అందించి ఆ పసిపాప ప్రాణాలు నిలిపారు.

## నవజాత శిశువును రోడ్డుపై విసిరేసిన విద్యార్థి

### దొరకబుచ్చుకుని విచారిస్తున్న పోలీసులు

**తిరువనంతపురం,మే4:** కేరళలోని కొచ్చిన్‌లో ఓ యువతి తాను జన్మనిచ్చిన శిశువును రోడ్డుపైకి విసిరేసింది. 24 ఏళ్ల ఎంబీఏ విద్యార్థిని అపార్ట్‌మెంట్ బాత్రూమ్‌లో శుక్రవారం ఉదయం శిశువుకు జన్మనిచ్చింది. ఆ విషయం ఆమె తల్లిదండ్రులకు తెలియకూడదని అమెజాన్ పార్సిల్ కవర్‌లో శిశువును చుట్టి అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి బయటకు విసిరేసింది. ఈ క్రమంలో రోడ్డుపై పడిన శిశువు ప్రాణాలు కోల్పోయింది. కాగా, కొందరు కార్మికులు పార్సిల్ కవర్‌లో ఉన్న శిశువు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్శిల్ కవర్‌పై ఉన్న అడ్రస్‌ను బట్టి పోలీసులు నిందితురాలిని గుర్తించారు. ఈ ఘటనపై ఆమెను విచారిస్తున్నారు.

## పూరీ కాంగ్రెస్ అభ్యర్థి సుచరిత పోటీకి దూరం

### ఎన్నికల ఖర్చు బరించలేనంటూ వెల్లడి

**భువనేశ్వర్,మే4:** ఒడిశాలోని పూరీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ జర్నలిస్టు సుచరితా మొహంతి ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద డబ్బుల్లేవని, నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించిందని తెలియచేస్తూ పార్టీ టికెట్‌ను వాపసు చేశారు. నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించడంతో పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో తన ప్రచారానికి గట్టి దెబ్బ తగిలిందని శుక్రవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు పంపిన మెయిల్‌లో కాంగ్రెస్ మాజీ ఎంపి బ్రజమోహన్ మొహంతి కుమార్తె అయిన సుచరిత తెలిపారు. సొంత వనరులతోనే ఎన్నికల్లో పోటీ చేయాలని ఎఐసిసి ఒడిశా ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ నిర్దంద్వంగా తెలిపారని ఆమె ఆరోపించారు. పదేళ్ల క్రితం రాజకీయాలలోకి ప్రవేశించిన తాను జీతం పైన ఆధారపడి పనిచేసిన జర్నలిస్టునని ఆమె తన మెయిల్‌లో తెలిపారు. ప్రగతిశీల రాజకీయాల కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ప్రచారం నిమిత్తం విరాళాలు అందచేయాలని ప్రజలను కూడా కోరానని, అయితే ఇది సత్ఫలితాలు ఇవ్వలేదని ఆమె చెప్పారు.అప్పటికీ ఎన్నికల ప్రచార ఖర్చును బాగా తగ్గించానని ఆమె చెప్పారు. సొంతంగా నిధులు సమకూర్చడం సాధ్యం కాకపోవడంతో నిధుల కోసం పార్టీ కేంద్ర నాయకత్వంతోసహా సీనియర్ నాయకులందరినీ కలిశానని ఆమె తెలిపారు. సూరీలో గెలిచే అవకాశం ఉన్న తనకు ప్రచారం చేయడానికి నిధులు లేకపోవడమే తీరని లోటని ఆమె పేర్కొన్నారు. పార్టీ నుంచి నిధులు లేకుండా ఎన్నికల ప్రచారం కొనసాగించడం తనకు అసాధ్యమని, ఈ కారణంగా పూరీ లోక్‌సభ నియోజకవర్గ టికెట్‌ను వాపసు చేస్తున్నానని ఆమె తన మెయిల్‌లో ప్రకటించారు. ఏదేమైనా తాను కాంగ్రెస్ కార్యకర్తగానే కొనసాగుతానని, తన నాయకుడు ఎప్పటికీ రాహుల్ గాంధీయేనని సుచరిత స్పష్టం చేశారు. పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా, బిజెడి అభ్యర్థిగా ముంబై మాజీ పోలీసు కమిషనర్ అరూప్ పట్నాయక్ పోటీ చేస్తున్నారు.

# ప్రశ్నించే గొంతుక కావాలి!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఉంటుంది..ఒటుకు విలువా ఉంటుంది. అందుకే భారత ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరేదేనికి లేదు. ఓటుకు విలువ ఉందికాబట్టే రాజకీయ పార్టీలు, నేతలు మనచుట్టూ తిరుగుతున్నారు. దీనినిబట్టి మన ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం వేసే ఓటు దేశాన్ని కాపాడగలదు..దేశాన్ని బలోపేతం చేయగలదు. మన రాతను మార్చగలదు...కాబట్టి ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలి. నాకెందుకు లే అన్న నిర్లిప్తత నుంచి మనమంతా బయట పడాలి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకుండా నిర్లిప్తత పాటించడం, పోలింగ్ కేంద్రాలకు వెళ్లక పోవడం అన్నది నేరంగానే చూడాలి. బాధ్యతారహిత చర్యగా చూడాలి. మనం వేసే ప్రతి ఓటు దేశహితం కోరేదని గుర్తించాలి. అందుకే ఓటును ఆచితూచి, ఆలోచించి అర్హులైన వారికే వేయాలి. మనకెవ్వరూ నచ్చలేదని నిర్లక్ష్యంగా ఉండరాదు. మనకు ఉన్న ఎన్నికల వ్యవస్థ బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అదే సందర్భంలో రాజకీయా నేతలకు అధికారాన్ని కూడా కట్టబెడతాయి. ఓ మంచి వ్యక్తి చేతిలో ప్రజాస్వామ్యం ఉంటే అది మరింత బలపడుతుంది. లేదంటే ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యం అధికారం కోసం ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు గతంలో పాలించిన పాలకులు మంచిచెడులను విశ్లేషించి మనమంతా ఓటేయాలి. తప్పకుండా ఓటేయాలి. మన పక్కన ఉండేవారిని ఓటేసేలా చేయాలి. 2024 ఎన్నికల షెడ్యూల్ లో ఇప్పటికే రెండు దఫాల ఎన్నికలు ముగిసాయి. కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. ప్రజాస్వామిక మూల స్తంభాలు బలపడాలంటే..మన సమాజంలో మనం బలంగా ఉండాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తించాలి. ప్రజలు ఎవరు ఆదరించారు... ఎవరు నిర్లక్ష్యం చేశారు..ఎవరు చిత్తశుద్దిగా పనిచేశారన్నదే ప్రాతిపదికగా మనం ఓటును వినియోగించు కోవాలి. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాలతో మోసపోకుండా, ఆచరణల్లో నిజాయితీని ప్రదర్శించిన పార్టీలనే ఎన్నుకునేందుకు మనం ఓటును ఉపయోగించుకుంటే అది ఒకశక్తిగా పనిచేస్తుంది. అందుకే పేదలపేరు చెప్పి అధికారం అనుభవించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖజానాను గుల్లచేసేవారిపట్లా అప్రమత్తంగా ఉండాలి. ఇబ్బడిముబ్బడిగా వ్నులు వేస్తూ పోయే పాలకుల పట్లా మనం అప్రమమత్తగా ఉండాలి. మనం వేసే ఓటు మనకూ బాణంలా గుచ్చుకుఓకుండా చూసుకోవాలి. పేదలు పేదలుగానే ఉన్నారు. పేదరికం, పేదల పేర్ల చెప్పి ఇంకెంతకాలం మనం జీవితాలు గడపాలి. పాలకుల నిర్ణయాలకు మనమెందుకు బలికావాలి. వారి విలాసాలకు మనమెందుకు కారణం కావాలి. మనోటుతో మన కంట్లో పోడిచే నాయకులు మనకెందుకో ఆలోచించాలి. చాలామంది భారతీయులు ఇంకా పేదరికం నుండి బయటపడనే లేదు. పాలకలు విధానాల కారణంగానే వీరంతా పేదరికం అనుభవిస్తున్నారు. ఎనభై మూడు కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశామని ప్రధానమంత్రి చెబుతున్నారు. నిజానికి వీరంతా ఇంకా ఎ ందుకు పేదరికంలో మగ్గుతున్నారో ఎందుకు గుర్తించడం లేదు. తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఇంకా వారు ఎందుకు ఉన్నారని ఆరా ఎందుకు తీయడం లేదు. ఇంకా దేశంలో పేదరికానికి, అనారోగ్యానికి కారణాలు ఆహారమే. అన్నపూర్ణలాంటి మనదేశంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించింది. పాలకులకు దూరదృష్టి కొరవడింది. పేదలపేరు చెప్పి ఇంకెంతో కాలం మనం రాజకీయాలు నెరపడం మానుకోవాలి. కార్పోరేట్లకు ఊడిగం చేసే విధానాలు పోవాలి. ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికేలా, సొంతకాళ్లపై నిలబడేలా, సొంతంగా ఓ ఇల్లు కట్టుకునేలా విధానాలు ఎందుకు రావడం లేదు. ఇవన్నీ మనం వేసుకోవాల్సిన ప్రశ్నలు. పన్నుల హేతుబద్ధీకరణ ఉండాలి. పేదలకు పెద్దలకు ఒకే తరహా పన్నులు సరికాదు. జీవించే హక్కు, బతికే హక్కు రాజకీయ నాయకుల భిక్ష కాదని గుర్తించాలి. పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలి. పన్నుల వాటా పేదలకు చెందాలి. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్యం కోసం మనమంతా నిలబడాలి.మనమంతా ఈ దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. కాబట్టి హక్కులు ఉండాల్సిందే. అడగాల్సిన అవకాశం ఉండాల్సిందే. నేతలను నిలదీసే ధైర్యం కూడా ఉండాల్సిందే. అందుకే మనమంతా నిఖార్సయిన వారినే ఎన్నుకోవాలి. ఐదేళ్ల పాటు అధికారమనే ముసుగులో ఉండేవారిని దూరం పెట్టాలి. అందుకు మనమంతా ఓటేయాలి. అది మన కర్తవ్యం కావాలి. ప్రశ్నించే గొంతుకగా మనమే నిలబడాలి.

# పాలమూరు ప్రజలు అరుణను ఆదరించేనా

## - తొలి మహిళా ఎంపిగా చరిత్ర సృష్టించేనా - ఆసక్తిగా మారుతున్న జిల్లా రాజకీయాలు



**మహబూబ్‌నగర్,మే4:** ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి డికె అరుణ గెలుపొందితే ..జిల్లా నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన తొలి మహిళగా ఘనత సాధిస్తారు. ఇప్పటి వరకు మహిళలు ఎవ్వరు కూడా ఈ జిల్లా నుంచి పార్లమెంట్ గడప తొక్కలేదు. సుధీర్ఘ కాలంగా మహిళా నేతలు బరిలో ఉంటున్నా రెండు స్థానాల్లో ఒక్కసారి కూడా ఓ మహిళను పాలమూరు ప్రజలు లోక్‌సభకు పంపలేదు. మహిళలే ఎక్కువగా ఓటర్లు ఉన్నప్పటికీ మహిళా నాయకురాలిని గెలిపించుకోలేకపోతున్నారు. తాజా ఎంపీ ఎన్నికల్లో ఎదో ఒక స్థానం నుంచి మహిళా ఎంపీగా ఎన్నుకునే కల నెరవేరుస్తారా అన్నదీ ఆసక్తిగా మారింది..!మొదటి నుంచి పాలమూరు పాలిటిక్స్ కాస్తా వేరుగానే ఉంటాయి. దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల్లో అనేక రకాల ఈక్వేషన్స్ తో అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధిస్తూ వస్తున్నారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోరుకున్న ఓటర్లు తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి తీర్పు ఇస్తారోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సుధీర్ఘ కాలంగా ఎంతో మంది మహిళ నేతలు బరిలో ఉన్న ప్రతిసారీ ఓటమే వరించింది. ఈ సారైన పాలమూరు ఓటర్లు ఆ చరిత్ర తిరగరాస్తారా అనేది ఆసక్తిగా మారింది. దీనికితోడు బిజెపి నుంచి డికె అరుణ గట్టిపోటీని ఇస్తోంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న దృష్ట్యా ఆమెకు జిల్లా ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్నాయి. మహబూబ్ నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన ఏకైక మహిళా డీకే అరుణ. 1996లో తొలిసారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండోస్థానంలో నిలిచారు. ఇక ఇప్పుడు మూడోసారి ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ దఫా కూడా బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి గట్టి పోటీ ఇస్తున్నారు. ఎలాగైనా సరే ఈసారి పార్లమెంట్ లో అడుగుపెట్టాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి పలువురు మహిళలు పోటీ చేసినప్పటికీ ఎవరికి విజయం వరించలేదు. 1996 నుంచి టీడీపీ అభ్యర్థిగా ఇందిరా పోటీ చేసి ఓటమి చెందారు. 2004లో బీఎస్పీ తరుపున రాణి రత్నమాల పోటీ చేసి గెలవలేదు. ఇక 2019 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బంగారు శృతి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఈ దఫా పోటీ చేయాలని టికెట్ ఆశించినప్పటకీ కమలం అధిష్టానం ఇతరులకు టికెట్ కేటాయించారు. మరోవైపు నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా శిరీష(బర్రెలక్క), మరో ఇద్దరు మహిళలు బరిలో నిలిచారు. గత సంప్రదాయాలకు భిన్నంగా పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు ప్రజలు మార్పు కోరుకుంటారా అనేది ఆసక్తిగా మారింది.

# ఓ మంచి నినాదమే ..ఆయుధం

## - స్లోగన్స్‌తో ప్రజల్లో ఆలోచనల్లో మార్పు - మళ్లీ బాబు రావాలంటూ ..గ్రామాల్లో చర్చ



**విజయవాడ,మే4:** రాజకీయాల్లో బలమైన స్లోగన్స్..బాగా దూసుకుపోతాయి. ఒక్కోసారి అవే విజయానికి హేతువుగా మారుతాయి. గతంలో జాబు కావాలంటే..బాబు రావాలన్న నినాదం పాపులర్ అయ్యింది. తరవాత రావాలి జగన్..కావాలి జగన్ అన్న నినాదం కూడా పాపులర్ అయ్యింది. ఇందిరాగాంధీ సమయంలో గరీబీ హఠావో నినాదం బాగా పనిచేసింది. ఒక్క స్లోగన్ బలంగా ప్రజల్లోకి వెళ్తే అది రాజకీయ పార్టీకి టర్నింగ్ పాయింట్ అవుతుంది. తెలంగాణలో కెసిఆర్ ఇలాగే లబంది పొందారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్ కూడా ఇలాంటి ప్రయత్నంతో విజయం సాధించారు. ఆయన కోసం పాడిన పాట ఇప్పటికీ పాపులర్‌గా పార్లమెంట్ ఎన్నికల్లోనే మార్మోగుతోంది. ఆ స్లోగన్ అందర్నీ కనెక్ట్ అయ్యేలా ఉండాలి. ఈ విషయంలో ఈ సారి తెలుగుదేశం పార్టీ గ్రౌండ్ లెవల్‌లో ' బాబును మళ్లీ రప్పిద్దాం ' అనే స్లోగన్ ను హైలెట్ చేసింది. సోషల్ మీడియాలో.. మీడియాలో చేసే ప్రచారానికి ఈ స్లోగన్ ను పెద్దగా హైలెట్ చేయలేదు. కానీ క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య, కేడర్ తో చర్చకు పెట్టింది. చంద్రబాబును మళ్లీ ఈ రాష్ట్రానికి సీఎంను చేయాలి.. ఎందుకు చేయాలి అన్న అంశాలపై చర్చకు పెట్టారు. మెల్లగా ప్రారంభమైన ఈ అంశం.. అన్ని గ్రామాలు, పట్టణాలు, రచ్చబండలు, టీ దుకాణాల వల్ల ప్రతి ఒక్కరూ చర్చించుకునేలా చేయగలిగారు. ఇదే అంశం ఇప్పుడు గేమ్ ఛేంజర్ గా మారిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సంక్షేమంపైనే దృష్టి కేంద్రీకరించారు. సంక్షేమం అంటే లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం. ఈ పథకాలు ప్రాధాన్యత ఇవ్వడం అర్హతల పేరుతో చాలా మందికి పథకాలు అందకపోవడం మైనస్ అయింది. అదే సమయంలో చిన్న చిన్న అభివృద్ధి పనులు చేయకపోవడంపై ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది. ఈ అంశాన్ని హైలెట్ చేసుకున్న టీడీపీ నేతలు .. చంద్రబాబు ట్రాక్ రికార్డును బట్టి అదే విషయాల్లో ప్రజల అసంతృప్తిని.. పాజిటివ్ గా టీడీపీ వైపు మళ్లించుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబు హయాంలో సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చారు. అవి ఇప్పుడు బాబును మళ్లీ రప్పిద్దాం అనే నినాదానికి బలం ఇస్తున్నాయని భావిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఉన్న ఐదేళ్లలో ఏపీలో పెద్ద ఎత్తన రోడ్ల నిర్మాణాలు జరిగాయి. ఊరూరా సిమెంట్ రోడ్లు వేశారు. అలా రోడ్లు వేసినందునకే.. టీడీపీ నేతలు కమిషన్లు తీసుకున్నారని వైసీపీ నేతలు చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మారని అందుకే ఓడించారని ఓ సందర్భంలో టీడీపీ కీలక నేత చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో నిజం ఉందో లేదో కానీ.. రోడ్లు, ఇతర ప్రాజెక్టుల పనులు మాత్రం శరవేగంగా సాగాయి. అమరావతి నిర్మాణం రేయింబవళ్లు జరిగేది. ఇలా మౌలిక సదుపాయలు, ప్రాజెక్టుల, టిడ్కో ఇళ్లు వంటి నిర్మాణాలతో ఎప్పుడూ ఏదో ఓ పని జరుగుతూ ఏపీలో హడావుడి ఉండేది. కానీ ఐదేళ్లలో వీటికి కేటాయించిన నిధులన్నీ సంక్షేమానికి మళ్లించడంతో ప్రజలకు ఆ లోటు కనిపించింది. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే రోడ్లు.. ఇతర పనులు ముందుకు సాగుతాయని ప్రజల్లో చర్చ పెట్టారు. మెల్లగా ఇది అందిర మధ్య హాట్ టాపిక్ అయింది. బాబును మళ్లీ రప్పిద్దామంటూ చర్చలు జోరుగా సాగడానికి కారణం అయింది.తెలుగుదేశం హయాంలో అనేక పరిశ్రమలు వచ్చాయి. సాఫ్ట్ వేర్ రంగంలో విజయవాడలో హెచ్‌సీఎల్ అనంతపురంలో కియా ..విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటివి వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా వరకూ వెనక్కి పోయాయి.

# పెండింగ్ బిల్లులు చెల్లించండి : కాంట్రాక్టర్ల అల్టిమేటమ్

**హైదరాబాద్,మే4:** పెండింగ్ బిల్లులపై కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీకి మరోసారి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 18వ తేదీలోపు బకాయి బిల్లులన్నీ చెల్లించని పక్షంలో పనులు నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బల్దియా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాకాలం పనులు ఎవరూ చేయవద్దని, బిడ్‌లూ దాఖలు చేయొద్దని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్లు అందరూ అంగీకరించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని నెల క్రితం కమిషనర్‌కు లేఖ ఇచ్చామని, గత నెల 18వ తేదీ వరకు మీ చేతిలో ఉన్న అత్యవసర పనులు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని అసోసియేషన్ కాంట్రాక్టర్లకు సూచించింది.

# బిసి ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ ఎత్తులు

## - బిసి నినాదంతో ప్రచారహోరు - కలసి వస్తున్న కులగణన నినాదం



**హైదరాబాద్,మే4:** కాంగ్రెస్ ఎన్నికల దూకుడులో పావులు కదుపుతోంది. పాతకాపులను తిరిగి పార్టీలోకి రప్పించే క్రమంలో ప్రస్తుతం బిఆర్ఎస్,బిజెపిల్లో ఉన్న నేతలను తిరిగి కాంగ్రెస్‌లోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగాయి. ఇప్పుడు కులగణన డిమాండ్‌తో మరింత పట్టు సాధిస్తోంది. రిజర్వేషన్ల రద్దు, కులగణన కాంగ్రెస్‌కు కలసివచ్చే అంశాలుగా మారాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ ఆకట్టుకుంటోంది. గుజరాత్ పెత్తనం ఏంటనే చర్చను సిఎం రేవంత్ లేవనెత్తడంతో ఇప్పుడు బిజెపిక కొంత మైనస్‌గానే మారిందని చెప్పాలి. లోకల్ బిజెపి లీడర్లు చెప్పిన విషయాలతో బిజెపి నేతలు అమిత్ షా, మోడీలు మాట్లాడి అభాసు పలవుతున్నారు. ఎందుకంటే నాలుగు నెలలకే అప్పుడే విమర్శలు చేయడం ప్రజల్లో కూడా వ్యతిరేకత కనిపిస్తోంది. మరోవైపు అసెంబ్లీలో విజయం సాధించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధానంగా బిసిల ఓట్లను దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల నేతలను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాలు జరుగుతున్నాయి. బిసిలను మచ్చిక చేసుకునే యత్నాల్లో భాగంగా ప్రయత్నాలు జాగ్రత్తగా చేస్తున్నట్లుగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్కొక్కరుగా తిరిగి పార్టీలో చేరుతున్నారు. తెలంగాణలో కూడా మళ్లీ అందరినీ రప్పించి పార్టీని ఎన్నికల యుద్దానికి సిద్దం చేస్తుతున్నారు. మొత్తంగా ఇప్పుడు తాజా పరిణామాలు,, సవాళ్లను పరిశీలిస్తే కాంగ్రెస్ గూటికి ఎందుకు చేరబోతున్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. బిఆర్ఎస్, బిజెపిలతో భ్రమలు తొలగిపోయిన చాలామంది నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్న అనేకులు తమ అనుచరలుతో కలసి వస్తున్నారు. బిఆర్ఎస్ లేదా బిజెపి పార్టీలో తనకు విలువ లేకుండా పోయిందని గుర్తించిన వారంతా మెల్లగా బయటకువచ్చేందుకు నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఐదేళ్ల పాటు ఉంటే ఏదో ఓ నామినేటెడ్ పదవయినా దొరుకుతుందన్న ధీమాలో ఉన్నారు. ఈ క్రమంలో పార్టీతో అమీతుమీకి సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన వెంటనే కాంగ్రెస్‌లో చేరేందుకు అనేకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో అనేకమంది నేతలతో నిరంతరంగా రేవంత్ చర్చిస్తున్నారు. ఇమరోవైపు పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్న కొద్దీ అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో ముందుకెళ్తున్నాయి. సినిమా, వ్యాపార రంగాలతో పలువురు ముఖ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు.

# ఇంతటి దౌర్భాగ్య ప్రభుత్వాన్ని చూడలేదు

## సమిష్టిగా పనిచేస్తే విజయం టిడిపిదే

**నెల్లూరు,మే4:** తన రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదని తెలుగుదేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోమన్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా నేతల దాడులను ప్రస్తావిస్తూ.. జగన్ లాంటి నాయకుడు ఉంటే ఇలాంటి పరిస్థితి అలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. రాబోయో సార్వత్రిక ఎన్నికలను పార్టీ కార్యకర్తలు సవాల్ గా తీసుకోవాలని పేర్కొన్నారు. జగన్ లాంటి నాయకుడు ఉంటే అలాంటి నేతలనే ప్రోత్సహిస్తారని అన్నారు. తెదేపా కథ ముగిసినట్టేనని జగన్ ఏదేదో మాట్లాడారు. ఆ పార్టీనే చావుదెబ్బ తింది. చేరికల వల్ల పార్టీని బలోపేతం చేయాలి. కులాలు, మతాలు, ప్రాంతాల్ని రెచ్చగొట్టేందుకు అన్ని శక్తులూ ఒడ్డినా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించారు. ఆయా సామాజిక వర్గాలన్నీ తెదేపాకే అండగా నిలవడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. తెలుగుదేశం హయాంలో ఏపీలో 18 లక్షల ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు కూడా అందజేసామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో వివక్ష చూపొద్దని వివరించారు.

# జూన్‌లో హనుమత్ జయంతి ఉత్సవాలు

## విశేష అభిషేక, పూజలు చేయాలని టిటిడి నిర్ణయం

**తిరుమల,మే4** హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తిరుమల అధికారులు అన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5 వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జన్మ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 1న శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామి వారికి విశేషంగా తిరుమంజనం కార్యక్రమం నివహించనున్నారు. 7వ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామాన్నారు టిటిడి ఇఓ ధర్మారెడ్డి.హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశగంగ వద్ద ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేష అభిషేక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామాన్నారు. హనుమంతుని జన్మ విశేషాలు, ఇతర అంశాలను ఆధ్యాత్మికపరంగానే కాకుండా వైజ్ఞానిక కోణంలో కూడా ప్రముఖ పండితులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో జూన్ 2న ఉదయం సూర్యోదయంతో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం ప్రారంభమవుతుందన్నారు. సుందరకాండలోని మొత్తం 2,872 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారని ధర్మారెడ్డి తెలిపారు.

# మంగళసూత్రం విలువ తెలుసా

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ దానం

**హైదరాబాద్,మే4:** ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం బంజారాహిల్స్ లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనా నికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్‌కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా అధ్యక్షుల మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధాన మంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విషయం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు.

# కోల్‌కతా మెరిసె

## - వాంఖడేలో ముంబైని చిత్తుచేసిన నైట్‌రైడర్స్
## - రాణించిన కేకేఆర్ బౌలర్లు - ప్లేఆఫ్స్ నుంచి హార్దిక్‌సేన ఔట్!




ముంబై: ఐపీఎల్-17లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ సొంత గ్రౌండ్ వాంఖడేలో మరోసారి నిరాశపరించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 170 పరుగుల స్వల్ప ఛేదనలో 18.5 ఓవర్లు ఆడి 145 పరుగులకే కుప్పకూలి ఈ సీజన్‌లో 8వ ఓటమితో ప్లేఆఫ్స్ రేసు నుంచి అనధికారికంగా నిష్క్రమించింది. సూర్యకుమార్ యాదవ్ (35 బంతుల్లో 56, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. స్వల లక్ష్యాన్ని కాపాడుకోవడంలో కేకేఆర్ బౌలర్లు మిచెల్ స్టార్క్ (4/33), వరుణ్ (2/22), నరైన్ (2/22), రస్సెల్(2/30) ముంబైని కట్టడిచేశారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 19.5 ఓవర్లలో 169 పరుగులకే ఆలౌట్ అయింది. వెంకటేశ్ అయ్యర్ (52 బంతుల్లో 70, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), మనీష్ పాండే (31 బంతుల్లో 42, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆ జట్టును ఆదుకున్నారు. నువాన్ తుషారా (3/42) ఆరంభంలోనే కోల్‌కతాను దెబ్బతీయగా జస్‌ప్రీత్ బుమ్రా (3/18) కట్టడిచేశాడు.వెంకటేశ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**వెంకటేశ్ అదుర్స్**


మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాను ముంబై పేసర్ తుషారా ఆరంభ ఓవర్లలోనే దెబ్బతీశాడు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5)ను కోల్‌కతా ఇన్నింగ్స్ నాలుగో బంతికే ఔట్ చేసి ఆ జట్టుకు తొలి షాకిచ్చాడు. అతడే వేసిన మూడో ఓవర్లో.. రెండో బంతికి అంగ్‌క్రిష్ (13) సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇవ్వగా చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ (6) మిడాన్‌లో టిమ్ డేవిడ్ చేతికి చిక్కాడు. హార్దిక్ పాండ్యా 5వ ఓవర్లో సునీల్ నరైన్ (8)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. రింకూ సింగ్ (9) చావ్లా 7వ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో కేకేఆర్ కష్టాలు రెట్టింపయ్యాయి. 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన స్థితిలో నుంచి కోల్‌కతా.. ముంబై ఎదుట 170 పరుగుల లక్ష్యాన్ని ఉంచిందంటే అది వెంకటేశ్ %-% మనీష్ పోరాటమే. ఈ ఇద్దరూ క్రీజులో కుదురుకునేదాకా నెమ్మదిగా ఆడినా ఆ తర్వాత జోరు పెంచారు. కొయెట్జి 12వ ఓవర్లో వెంకటేశ్.. 4, 6 బాదగా బుమ్రా 14వ ఓవర్లో పాండే సైతం ఫోర్, సిక్సర్‌తో జోరు పెంచాడు.

**ముంబైదీ అదే కథ**

ఛేదనలో ముంబై ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. వచ్చినోళ్లు వచ్చినట్టే పెవిలియన్‌కు క్యూ కట్టడంతో ఆ జట్టు మరో పరాభవం తప్పలేదు. ముంబై ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే స్టార్క్.. ఇషాన్ (13)ను బౌల్డ్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన నమన్ ధీర్ (11)ను చక్రవర్తి 5వ ఓవర్లో తన స్పిన్ మాయాజాలంతో బోల్తా కొట్టించాడు. రోహిత్ (11) కూడా నరైన్ ఆరో ఓవర్లో మనీష్ పాండేకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తిలక్ వర్మ (4), వధెరా (6), ముంబై సారథి హార్దిక్ పాండ్యా (1) విఫలమయ్యారు. వరుసగా వికెట్లను కోల్పోతూ ఓటమి వైపుగా సాగుతున్న ముంబైని సూర్య ఆదుకునే యత్నం చేశాడు. వైభవ్ 14వ ఓవర్లో సూర్య 4, 6, 4, 4 తో ముంబై ఇన్నింగ్స్‌కు ఊపు తేవడమే గాక 30 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. కానీ రస్సెల్ 16వ ఓవర్లో ఫుల్‌టాస్‌ను ఆడబోయి సాల్ట్‌కు క్యాచ్ ఇవ్వడంతో ముంబై ఓటమి ఖరారైంది.

# స్వియాటెక్,సబలెంక

## మ్యాడ్రిడ్ ఓపెన్ ఫైనల్‌లో ఢీ



మ్యాడ్రిడ్: టాప్ సీడ్స్ ఇగా స్వియాటెక్ (పోలండ్), అరీనా సబలెంక (బెలారస్) మరోసారి ఏటీపీ మాస్టర్స్ 1000 టోర్నీ ఫైనల్‌లో 'ఢీ'కొనబోతున్నారు. స్పెయిన్ వేదికగా జరుగుతున్న మ్యాడ్రిడ్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీస్‌లో రెండో సీడ్ సబలెంక 1-6, 7-5, 7-6 (7/5) తేడాతో రెండో సీడ్ ఎలీనా రిబాకినాను ఓడించి స్వియాటెక్‌తో తుది పోరుకు సిద్ధమైంది.శనివారం ఈ ఇద్దరి మధ్య జరుగబోయే ఫైనల్.. గతేడాది ఇదే టోర్నీలో తుది పోరుకు రిట్కప్లె కానుంది. 2023లో ఈ ఇద్దరే ఫైనల్ ఆడగా అప్పుడు సబలెంక టైటిల్ నెగ్గింది. ఇక మ్యాడ్రిడ్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో ఏడో సీడ్ ఆండ్రీ రుబ్లెవ్ 6-4, 6-3 తేడాతో అమెరికాకు చెందిన 12వ సీడ్ ఫ్రిట్జ్‌ను ఓడించి ఫైనల్ చేరాడు.

# అవకాశాన్ని వృథా చేసుకోను: నితీశ్‌రెడ్డి



హైదరాబాద్: ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున బ్యాట్‌తో పాటు బంతితోనూ అదరగొడుతున్న తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి తనకు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా అందుకుంటున్నాడు. గురువారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో ముగిసిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 35 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన దశలో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు.. 42 బంతుల్లోనే 3 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 76 పరుగులు చేసి హైదరాబాద్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్ ముగిశాక నితీశ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'నన్ను నేను నిరూపించుకునేందుకు గాను గతేడాది నుంచి వేచి చూస్తున్నా. ఈ ఏడాది టీమ్ మేనేజ్‌మెంట్ నాకు ఆ అవకాశం ఇచ్చింది. నేను దానిని వృథా చేసుకోదలుచుకోలేదు' అని అన్నాడు.

# టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీ సంజూ శాంసన్‌కు అప్పగించాలి

## భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్



ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు స్వదేశంలో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తరువాత, భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్, సెంచరీ చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్‌లపై ప్రశంసలు కురిపించాడు. అంతేకాదు, రోహిత్ శర్మ తర్వాత టీ20 టీమ్ ఇండియా కెప్టెన్సీని సంజూ శాంసన్‌కు అప్పగించాలని హర్భజన్ చెప్పాడు.రాజస్థాన్ విజయంలో యశస్వి జైస్వాల్ 104 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీని తర్వాత హర్భజన్ సింగ్ తన %శ% హ్యాండిల్‌పై ఇలా రాసుకొచ్చాడు.. 'ఫామ్ తాత్కాలికం. అయితే, క్లాస్ శాశ్వతం అనడానికి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ నిదర్శనం. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ గురించి చర్చ అవసరం లేదు. సంజూ శాంసన్‌ను టీ20 ప్రపంచకప్‌లో మాత్రమే టీమ్‌ఇండియాలో చేర్చకూడదు. నిజానికి రోహిత్ శర్మ తర్వాత టీ20 కెప్టెన్‌గా కూడా అతనే ఎంపిక చేయాలి. ఏమైనా సందేహమా???' అంటూ రాసుకొచ్చాడు.సంజు శాంసన్ గురించి మాట్లాడితే, %ఖూా% 2024 సీజన్‌లో, అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో మాత్రమే కాకుండా అతని కెప్టెన్సీతో కూడా అందరినీ ఆకట్టుకున్నాడు. సంజూ జట్టు బౌలర్లపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కీలక సమయంలో వారికి బంతిని అందించాడు. కెప్టెన్‌గా, రాజస్థాన్ రాయల్స్ డ్రెస్సింగ్ రూమ్ కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంచింది. సంజూ కెప్టెన్సీలో రాజస్థాన్ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. దీని కారణంగా రాజస్థాన్ జట్టు గరిష్ఠంగా 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. %ఖూా% 2024 సీజన్‌లో ప్లేఆఫ్‌లోకి ప్రవేశించడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన సంజూ 314 పరుగులు చేసిన తర్వాత కూడా టాప్-5 బ్యాట్స్‌మెన్ జాబితాలో కొనసాగుతున్నాడు. దీంతో రాజస్థాన్ జట్టు ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకునేందుకు బలమైన పోటీదారుగా కనిపిస్తోంది.

# మహారాజాతో సై అంటే సై..


## 30 ఎయిర్ బస్ వైడ్ బాడీ విమానాల కొనుగోలుకు ఇండిగో ఆర్డర్




దేశీయ పౌర విమానయాన రంగంలో ఎయిర్ లైన్స్ మధ్య పోటీ మొదలైంది. టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాతో పోటీ పడేందుకు ఇండిగో ముందుకు వచ్చింది. గతేడాది ఒకేసారి ఎయిర్ బస్ నుంచి 500 విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టడంతో చరిత్ర నెలకొల్పింది. తాజాగా మరో 30 వైడ్ బాడీ విమానాల కోసం ఎయిర్ బస్ కు ఆర్డర్ పెట్టింది. తద్వారా టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమైంది. వైడ్ బాడీ విమానాల కొనుగోలు చారిత్రాత్మక క్షణం అని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. కొత్త విమానాల కొనుగోలుతోపాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరో 70 ఎయిర్ బస్ ఏ350 విమానాల కొనుగోలు హక్కులు పొందామన్నారు. ఈ విమానాల కొనుగోలుతో ప్రపంచంలోని ప్రధాన గమ్యస్థానాలకు మెట్రో నగరాలను అనుసంధానిస్తామని ఇండిగో తెలిపింది.ప్రస్తుతం 350కి పైగా నారో బాడీ విమానాలు నడుపుతున్న ఇండిగో.. టర్కిష్ ఎయిర్ లైన్స్ వద్ద బోయింగ్ 777 విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. దేశంలో ప్రస్తుతం ఎయిర్ ఇండియా మాత్రమే ఏ350 విమానాలు కలిగి ఉంది. ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్.. వైడ్ బాడీ విమానాలు నడుపుతుండగా, స్పైస్ జెట్ కొన్ని విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. ఈ తరుణంలో అంతర్జాతీయంగా తన ఉనికిని విస్తరించేందుకు ఎయిర్ బస్ నుంచి మరో 30 ఏ350-900 విమానాలను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ పెట్టింది. 2027 నుంచి ఈ విమానాల డెలివరీ ప్రారంభం అవుతుంది.

# ఏటా 25 లక్షల కార్ల తయారీ

## భారత్‌లో హ్యుండాయ్ టార్గెట్.. ఇవీ కారణాలు..!




దక్షిణ కొరియా ఆటో దిగ్గజం హ్యుండాయ్ మోటార్ గ్రూప్.. భారత్‌లో ఏటా 15 లక్షల యూనిట్ల కార్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. భారత్‌లో హ్యుండాయ్, కియా ఇండియా మోడల్ కార్ల ఉత్పత్తి పెంచాలని నిర్ణయించినట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ప్రతినిధి యుయిసున్ చుంగ్ చెప్పారు. తమ కంపెనీ మరిన్ని ఈవీ కార్లను విడుదల చేయాలని యోచిస్తున్నదన్నారు. భారత్‌లో తయారయ్యే కార్లను పొరుగు దేశాలకు ఎగుమతి చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు.గతేడాది జనరల్ మోటార్స్ నుంచి కొనుగోలు చేసిన పుణె ప్లాంట్ నుంచి ఈ ఏడాది ద్వితీయార్థంలో ఉత్పత్తి ప్రారంభించనున్నది. ఈ యూనిట్ లో ఏ కంపెనీ అయినా ఏటా రెండు లక్షల కంటే ఎక్కువ కార్లు తయారు చేయగల సామర్థ్యం ఉంటది. చెన్నై హ్యుండాయ్ యూనిట్ కలుపుకుంటే ఏటా 10 లక్షల పై చిలుకు కార్లను ఉత్పత్తి చేస్తుంది.

# బంగారం ధరలతో దడ

## - వరుసగా వేల్లో పెరుగుదల - స్వల్పంగా తగ్గుదల



బంగారం పేరు వింటనేనే దడ పుట్టే పరిస్థితి వచ్చింది. ఆల్‌టైమ్ రికార్డ్‌తో గోల్డ్ ధరలు పరుగులు పెడుతున్నాయి. కేవలం రెండు నెలల్లోనే సుమారు రూ. 15 వేల వరకు బంగారం ధర పెరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, యుద్ధ వాతావరణ నేపథ్యంలో గోల్డ్ ధరలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాయి. ఇక ఈ ఏడాది చివర నాటికి తులం బంగారం ధర కచ్చితంగా రూ. 80 వేల వరకు చేరుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉంటే వరుసగా ప్రతీ రోజూ పెరుగుతూ వచ్చిన బంగారం ధరలకు గత రెండు రోజులుగా బ్రేక్‌లు పడుతున్నాయి. సోమవారం స్వల్పంగా తగ్గి బంగారం ధర మంగళవారం మరోసారి తగ్గుముఖం పట్టింది. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరల్లో బంగారం ధరలో కాస్త తగ్గుదల కనిపించింది. మరి ఈ రోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,690కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,830గా ఉంది. ఇక ముంబయిలో 22 క్యారెట్ల ధర రూ. 67,540, 24 క్యారెట్ల ధర రూ. 73,680 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,440, 24 క్యారెట్ల ధర రూ. 74,660 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ. 67,540 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే హైదరాబాద్‌లో ఈరోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,540కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,689 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడతోపాటు విశాఖపట్నంలోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దిలా ఉంటే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈరోజు కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 85,400గా ఉంది. అలాగే చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయావడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 88,900 వద్ద కొనసాగుతోంది.

# అదానీపై సెబీ నజర్!

అదానీ గ్రూప్ సంస్థలకు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంబంధిత పార్టీ లావాదేవీలు, లిస్టింగ్ నిబంధనల ఉల్లంఘనలకుగాను గౌతమ్ అదానీకి చెందిన 7 కంపెనీలకు ఈ నోటీసులు వెళ్లాయి. ఈ మేరకు సదరు సంస్థలు శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపాయి.

కాగా, సెబీ నుంచి షోకాజ్ నోటీసులు అందుకున్న అదానీ గ్రూప్ కంపెనీల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఉన్నాయి. ఈ జనవరి-మార్చి త్రైమాసికం, గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ప్రకటించిన ఆర్థిక ఫలితాల్లోనూ ఈ విషయాన్ని అదానీ సంస్థలు స్పష్టం చేశాయి. అయితే ఏ రకమైన చట్టాలను, నిబంధనలను తాము అతిక్రమించలేదని ఆయా కంపెనీలు చెప్తున్నాయి. ఇక అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మినహా మిగతా కంపెనీల ఆడిటర్లు ఆర్థిక ప్రకటనలపై క్వాలిఫైడ్ ఒపీనియన్‌ను జారీ చేశారు.

## వినోదాత్మకంగా సాగిన
# ఆ ఒక్కటీ అడక్కు




ఇటు కామెడీ, అటు సీరియస్ కథలతో అలరించే హీరో అల్లరి నరేష్. కొన్నాళ్ళుగా సీరియస్ కథపై దృష్టి పెట్టిన ఆయన.. తనకు గుర్తింపు తీసుకొచ్చిన కామెడీ జోనర్ లో 'ఆ ఒక్కటీ అడక్కు'తో ఇప్పుడు ప్రేక్షకులు ముందుకు వచ్చారు. మల్లి అంకం ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కోసం ఈవీవీ క్లాసిక్ టైటిల్ ని వాడుకోవడం మరో విశేషం.గణపతి అలియాస్ గణ (అల్లరి నరేష్) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారి. జీవితంలో స్థిరపడినప్పటికీ తనకి ఇంకా పెళ్లి కాదు. సంబంధాలు వచ్చినట్టే వచ్చి రిజెక్ట్ అవుతుంటాయి. తన తమ్ముడికి కూడా పెళ్లయిపోయింది. కానీ తాను పెళ్లి కోసం ప్రయత్నాలు చేస్తూనే వుంటాడు. చివరి ప్రయత్నంగా హ్యాపీ మాట్రిమోనీని సంప్రదిస్తాడు. అక్కడివారు చూపిన మ్యాచ్ లో గుణకి సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో పరిచయం అవుతుంది. తొలి చూపులోనే బాగా నచ్చుతుంది. కానీ సిద్ధికి మాత్రం తనకు ఇంకా తొమ్మిది ఆప్షన్స్ వున్నాయని, అవన్నీ చూశాకే ఒక నిర్ణయానికి వస్తానని గుణని వెయిటింగ్ లిస్టు లో పెట్టేస్తుంది. మరి సిద్ధి, గుణతో పెళ్ళికి అంగీకరించిందా? అసలు సిద్ధి ఎవరు ? జీవితంలో సెటిల్ అయినప్పటికీ గణకి వివాహం ఎందుకు ఆలస్యం అవుతుంది ? చివరికి గణ పెళ్లి చేసుకున్నాడా లేదా ? అనేది మిగతా కథ. పెళ్లి అనేది ఒక ఎమోషనల్ బాండ్. ఈ ఎమోషన్ ని క్యాష్ చేసుకొని కొన్ని మ్యాట్రీమొనీ కంపెనీలు ఎలాంటి ఎ ా ా స ా ల క ు పాల్పడుతున్నాయి. పెళ్లి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండలానే అంశాలని వినోదాత్మకంగా చెబుతూనే మంచి సందేశం ఇచ్చిన చిత్రమిది. గణ పెళ్లి చూపులతో మొదలైన కథ ఆహ్లాదకరమైన నవ్వులు పంచుతూ ముందుకు సాగుతుంది. గణ మాట్రిమొనీలో జాయిన్ అవ్వడం, అక్కడ స్కీములు, హీరోయిన్ పరిచయం, ఇవన్నీ హిలేరియస్ గా ముందుకు సాగుతాయి. ఇంటర్వెల్ కు ముందు వచ్చిన ట్విస్ట్ బావుంది. సెకెండ్ హాఫ్ లో మాట్రిమొనీ పేరుతో జరుగుతున్న మోసాలు ఒకొక్కటీ వెలుగులోకి తీసుకురావడం, హీరో, హీరోయిన్ ఎమోషన్స్, చివర్లో కోర్ట్ రూమ్ డ్రామా ఇవన్నీ ప్రేక్షకులకు వినోదం పంచుతూనే ఆలోజింపచేసేలా వుంటాయి. గణ పాత్రలో నరేష్ లుక్ కొత్తగా హుందాగా వుంటుంది. కామెడీ సీన్స్ లో నవ్విస్తూనే ఎమోషనల్ సీన్స్ లో హత్తుకున్నారు. ఫారియా నరేష్ కి జోడిగా యాప్ట్. అందం అభినమయంతో ఆకట్టుకుంది.

నరేష్ మరదలి పాత్రలో నటించిన జామీ లివర్ నవ్వులు పంచింది. మురళీ శర్మ, అజయ్, అనీష్ కురువిల్ల, రాజీవ్ కనకాల, రఘుబాబు, గోపరాజు రమణ పరిధిమేర కనిపించారు. గౌతమి జడ్జ్ గా గెస్ట్ రోల్ పోషించారు. గోపిసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకి మరో ఆకర్షణ. పాటలు కలర్ ఫుల్ గా చిత్రీకరించారు, నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. కెమరాపనితనం బావుంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. అబ్బూరి రవి రాసిన మాటలు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు మల్లి అంకం వినోదంతో పాటు మంచి సందేశం వున్న సినిమా ఇవ్వడం సక్సెస్ అయ్యాడు.

# పొలిటికల్ డ్రామాగా జితేందర్ రెడ్డి




ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు.

గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లిమ్స్, టీజర్ సినిమా పై అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకితభావం ఉన్న జితేందర్ రెడ్డి , సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్ లో లీడర్ గా ఎదిగి, ఆ తరవాత పోలీసు వ్యవస్థకు దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దౌర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్ లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి.1980' ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్టు ఉంది. మొత్తానికి కంటెంట్ మాత్రం ప్రోమిసింగ్ గా ఉంది, మే 10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు. లవ్ స్టోరీస్ డైరెక్ట్ చేసిన విరించి వర్మ ఇలాంటి ఒక యాక్షన్ సినిమా చేసారా అంటే అస్సలు నమ్మేలా లేదు, విరించి దర్శకత్వంలో మరో కోణం ఈ జితేందర్ రెడ్డితో భయటకి వస్తుందేమో చూడాలి.

# ఓటిటిలోకి వచ్చిన ఫహాద్ ఫాజిల్ మూవీ



ఇటీవల మళయాళం విడుదలై సంచలన విజయం సాధించిన అవేశం చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. పుష్ప చిత్రంలో విలన్‌గా ఆకట్టుకున్న ఫహాద్ ఫాజిల్ హీరోగా వచ్చిన ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై కేరళలో రికార్డుల సృష్టించింది. రూ వంద కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ ఏడాది ప్రేమలు, మంజమ్మల్ బాయ్స్, ది గోట్ లైఫ్ సినిమాల తర్వాత రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా పేరు తెచ్చుకుంది. అంతేగాక ఫహద్ కేరీర్‌లోనే ఈ ఘనత సాధించిన మొదటి చిత్రంగా అవేశం చరిత్ర సృష్టించింది. గ్యాంగ్ స్టర్ కథకు కామెడీని, మదర్ సెంటిమెంట్‌ను జోడిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ప్రేక్షకులను వీపరీతంగా అలరించింది. బీటెక్ చదవడానికి కేరళ నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ ముగ్గురు మిత్రులను సీనియర్లు ర్యాగింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతుంటారు. దీన్ని భరించలేని ఈ ముగ్గురు ఫ్రెండ్స్ ఓ గ్యాంగ్‌స్టర్ ను కలిసి అతని సాయంతో సీనియర్లపై తిరగబడతారు. ఆ తర్వాత నుంచి ఆ గ్యాంగ్‌స్టర్‌తో కలిసిపోతారు. చివరకు ఈ ముగ్గురు మిత్రులు గ్యాంగ్‌స్టర్‌ను చంపేందుకు ఎందుకు ప్లాన్ చేశారనే ఆసక్తికరమైన పాయింట్‌తో సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. నటుడు ఫహాద్ ఫాజిల్ స్వయంగా సుమారు రూ. 20 కోట్లతో ఈచిత్రాన్ని నిర్మించగా వంద కోట్లకై పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ సినిమా మే 9 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో మలయాలంతో పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. గతంలో రోమాంచం వంటి సూపర్ మిట్ చిత్రాన్ని అందించిన జీతూ మాధవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

# నవదీప్ యేవమ్ ఫస్ట్ లుక్ విడుదల



నవదీప్ కొత్తలుక్ లో కుమ్మేసాడు

యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి–స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 'ఆడపిల్లనే! ఐతే ఏంటంట?' అంటూ పోలీసుగా సీరియస్ లుక్‌లో చాందిని ఉండగా.. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా చాందిని పాత్ర ఈ చిత్రంలో కనిపించనుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మరో కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. నా బాడీ సూపర్ డీలక్స్ అంటూ ఈ పోస్టర్ ఉండగా.. హారిక అనే బోల్డ్ పాత్రలో అషు రెడ్డి నటించబోతున్నట్లు తెలుస్తుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్క్ష్మ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# యశ్ హీరోగా 'టాక్సిక్'




యశ్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని ప్రకటించి చాలా రోజులవుతోంది. దీనికి సంబంధించి అప్‌డేట్స్ రాకపోయినా.. తరచూ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ఇటీవల ఇందులోని హీరోయిన్ల గురించి పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. తాజాగా దీని షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట షేర్ అవుతోంది. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభించారని.. ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్నట్లు సమాచారం. ఈ సినిమాను కూడా 'కేజీఎఫ్' లాగా రెండు భాగాలుగా విడుదల చేయాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందంటున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా ప్రధానమైనది కావడంతో అగ్ర నటీమణులను తీసుకోవాలని చిత్రబృందం బావిస్తోంది. ఇప్పటికే ఇందులో నటించనున్నట్లు ముగ్గురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ నటి కరీనాకపూర్, కియారా అడ్వాణీ, శ్రుతి హాసన్‌లను పరిశీలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. 'కేజీఎఫ్' లాంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న చిత్రమే 'టాక్సిక్'. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. మలయాళీ నటి, దర్శకురాలు గీతూమోహన్ దాస్ దీనిని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో కె.వి.ఎన్. ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. యాక్షన్ ప్రియులను అలరించే కథాంశంతో ఇది సిద్ధమవుతోన్నట్లు సమాచారం. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# క్యూరియాసిటీ పెంచేస్తున్న కుబేర




దనష్,నాగార్జున కాంబినేషన్‌లో స్పెషాలిటీ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకక్కుతోన్న చిత్రం 'కుబేర' ఇప్పటికే విడుదల చేసిన గ్లిమ్స్ పినిమాపై విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తుండగా తాజాగా ఈ సినిమా నుంచి ఓ ఆప్డేట్ ఇచ్చారు. సినిమా నుంచి కింగ్ నాగార్జున ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేయడమే కాకుండా సినిమా థీమ్‌ను వివరించేలా వీడియోను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల చేశారు. వీడియోలో.. భారీ వర్షం పడుతుండగా నిండా డబ్బులతో ఉన్న కంటైనర్ల మధ్య నాగార్జున గొడుగుతో నిల్చుని కింద పడి ఉన్న రూ.500 నోట్లను కంటైనర్‌లో పెట్టడాన్ని చూయిస్తూ సినిమాపై ఆసక్తి పెరిగేలా చేశారు. ఈ 'కుబేర' సినిమా షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతుండగా ఈ సంవత్సరం దసరాకు గానీ దీపావళికి గానీ విడుదల చేయనున్నట్లు సమాచారం. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కర్ రామ్‌మోహన్‌రావు నిర్మిస్తుండగా, రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది, దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com